# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 541 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :బుధవారం 02 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


## గ్రీస్ దేశాన్ని ముంచెత్తిన ఆకస్మిక వరదలు..

ప్రజా గొంతుక డెస్క్ గ్రీస్ దేశాన్ని ఆకస్మిక వరదలు ఒక్కసారిగా ముంచెత్తాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రీక్ ఐలాండ్ పరోస్ పూర్తిగా జలమయమైంది.దీంతో జనజీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. భారీ వరదలు, వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అయితే, వరద ఉధృతికి పలు వాహనాలు కొట్టుకుపోయినట్లు సమాచారం. ప్రకృతి విలయం కారణంగా విద్యా సంస్థలకు గ్రీస్ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఇక అనవసరపు ప్రయాణాలు చేయొద్దని ప్రజలకు ప్రభుత్వ అధికారుల సూచన చేశారు. అయితే, మరో వారం రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని గ్రీస్ వాతావరణ సంస్థ పేర్కొనట్లు తెలిసింది.కాగా, వరదల కారణంగా నిరాశ్రయులైన వారికి సహాయక బృందాలు సాయం చేస్తున్నాయి.



## నిత్యాందస్వామి ఇక లేరా?

ప్రజా గొంతుక డెస్క్ స్వామి నిత్యానంద చనిపోయినట్లుగా ప్రచారం జరుగుతోంది. తమిళ మీడియా ఈ మేరకు ఖచ్చితంగా కని కథనాలను ప్రసారం చేస్తోంది. నిత్యానంద స్వామి రెగ్యులర్ గా యూట్యూబ్ వీడియోలతో టచ్ లో ఉంటారు.కానీ గత శివరాత్రి నుంచి ఆయన కనిపించడం లేదు. దీంతో అనుమానాలు ప్రారంభమయ్యాయి. గతంలోనూ ఆయన ఓ సారి చావుబతుకుల నుంచి బయటకు వచ్చినట్లుగా ప్రచారం జరిగింది.దేశంలో హాట్ టాపిక్ అయిన స్వామిజీల్లో నిత్యానంద ఒకరు. సోషల్ మీడియాలోనే కాదు.. ఆయన ప్రవచనాలు కూడా వైరల్ అవుతూ ఉంటాయి. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో తెలియదు కానీ తనకంటూ ఓ దేశం సృష్టించుకున్నారు. ఆ దేశం ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదు. కైలాస్ దేశం ఎక్కడో ఈక్వెడార్ దీవుల్లో ఉందని అంటున్నారు. అయితే ఐక్యరాజ్య సమితిలోనూ తన దేశానికి గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేశారు.నిత్యానంద స్వామి .. సినీ నటి రంజితతో చేసిన రాసలీలల వీడియోలతో వెలుగులోకి వచ్చారు. ఆయనపై చాలా లైంగిక వేధింపుల కేసులు ఉన్నాయి. అరెస్టు చేస్తారన్న భయంతోనే ఆయన దేశం విడిచిపోయారు. చివరికి సొంత దేశం ఏర్పాటు చేశారు. ఆయన తరచూ అనారోగ్యానికి గురవుతున్నారన్న అభిప్రాయం కొంత కాలంగా ఉంది. దేశవ్యాప్తంగా నలభై ఒక్క ఆశ్రమాలు ఉండగా.. వేల కోట్ల ఆస్తులు ఆయన పీఠానికి ఉంటాయని చెబుతున్నారు. ఈ క్రమంలో నిత్యానంద సజీవంగా ఉన్నారా లేదా అన్న దానిపై చర్చ జోరుగా సాగుతోంది.



## సన్న బియ్యం నిరుపేదల ఆత్మగౌరవ పథకం

ప్రజా గొంతుక డెస్క్ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ మొదలైంది. ఉగాది పండుగ రోజు సీఎం రేవంత్రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించగా, ఎన్నికల కోడ్ ఉండటంతో హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో మంగళవారం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు బియ్యం పంపిణీ చేశారు. ఉదయం 8 గంటల నుంచే రేషన్ షాపుల వద్ద లబ్దిదారులు బారులు తీరారు. సన్న బియ్యం రావడంతో మీడియా కూడా హాజరై కవరేజీ చేసింది. లబ్దిదారులు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేశారు. ఏప్రిల్ 29 వరకు హైదరాబాద్లో ఎన్నికల కోడ్ ఉంటుంది. మే నెల నుంచి హైదరాబాద్లో సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోతుందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం, జి.ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. పేదలు కూడా సన్నం బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం 20 లక్షల మంది పేర్లను రేషన్ కార్డుల్లో చేర్చుతుందని చెప్పారు. 3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు.




## యూనివర్సిటీలో ఇంచు భూమిని కూడా ముట్టుకోం

ప్రజా గొంతుక డెస్క్ కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై అబద్ధాల మీద బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ నుంచి గుంచుకున్నట్లు ప్రచారం జరుగుతోందని.. వాస్తవాలు ప్రజలకు తెలియాలని మల్లు భట్టి విక్రమార్క అన్నారు.2004లో 400ఎకరాలను ఐఎంజీ భారత్కు అప్పటి ప్రభుత్వం అప్పగించిందని మల్లు భట్టి విక్రమార్క గుర్తుచేశారు. దానికి బదులుగా అప్పటి ప్రభుత్వం గోపన్పల్లిలోని 397 ఎకరాలు యూనివర్సిటీకి ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లీ రావుకు చెందిన ఐఎంజీ భారత్ అనే ఫ్రాడ్ కంపెనీకి ఇచ్చిన భూ ఒప్పందాన్ని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఆ సంస్థ కోర్టుకు వెళ్లగా.. ప్రజల ఆస్తి ప్రజలకే ఉండాలని ప్రభుత్వం పోరాటం చేసిందని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం కొట్లాడి కేసు గెలిచిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.ఆ విలువైన భూమిని కాపాడామని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆ భూమిని రెవెన్యూ విభాగానికి, టీజీఐఐసీకి అప్పగించామని..దీన్ని ఎవరైనా అభినందించాలని తెలిపారు. అక్కడకు అంతర్జాతీయ సంస్థలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఇందులో ప్రభుత్వ స్వార్థం ఏమి లేదని చెప్పారు. కొంత మంది రాజకీయ కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో ఇంచు భూమిని కూడా తాము ముట్టుకోమని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆ యూనివర్సిటీతో తమకు కూడా అనుబంధం ఉందని గుర్తుచేశారు. 400ఎకరాలను కాపాడి తాము ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. కొంతమంది వ్యక్తుల కోసం ఆస్తిని తాకట్టు పెట్టమని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



## మంత్రి పదవుల రేసులో జానారెడ్డి..

ప్రజా గొంతుక డెస్క్ జానారెడ్డి.. తెలంగాణ కాంగ్రెస్లో దిగ్గజ నేత. ఒకప్పుడు పార్టీలో ఆయన చక్రం తిప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ వ్యవహారాలపై ఫీడ్ బ్యాక్ కోసం హస్తం పార్టీ పెద్దలు జానారెడ్డిపై ఆధారపడేవారు.తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారాయి. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచాక సీన్ పూర్తిగా మారింది. సీఎం రేవంత్కు రాష్ట్ర కాంగ్రెస్పై పట్టు పెరిగింది. జానారెడ్డికి ఖిల్లా లాంటి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ లెక్కలు మారాయి. ప్రస్తుతం జానారెడ్డి కుమారుడు జైవీర్ రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇప్పుడు జానారెడ్డి మంత్రి పదవి కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. అయితే తన కుమారుడి కోసం కాదు.. రంగారెడ్డి జిల్లా కోసం!! రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యేనే ఉన్నాడు. ఆయనే మల్ రెడ్డి రంగారెడ్డి. ఇబ్రహీంపట్నం నుంచి గెలిచారు.





# రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది ధరకాస్తు చీసుకోండి

– ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క

ప్రజా గొంతుక మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా



రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ...రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కూకట్పల్లి ఎమ్మార్వో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ గౌతం పాల్గొని మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో వార్డుల వారీగా ప్రజా పాలన కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 15,500 పైగా ఆన్లైన్లో దరఖాస్తులు రిజిస్టర్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు మూడు రోజులు వరుస సెలవులు వచ్చినందున గడువు ముగింపు తేదీ పెంచాలని కలెక్టర్ కోరారు ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం కూకట్పల్లి ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు కూకట్పల్లి ఎమ్మార్వో స్వామి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 01 ఏప్రిల్ 2025.







చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన (రేషన్ బియ్యం ) సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్,నియోజకవర్గ నాయకులు మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాక్కయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్,భాస్కర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఖాదర్ పేటలో సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించిన, గూడ మహేందర్

వరంగల్ జిల్లా: చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 01 ఏప్రిల్ 2025.



చెన్నారావుపేట మండలం ఖాదర్ గ్రామంలో,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా ప్రవేశ పెట్టిన రేషన్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను , గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు గూడ మహేందర్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకుడు కూస సుదర్శన్, ఉప్పుల దేవేందర్, పెండ్లి రాజేందర్, రేషన్ డీలర్ దొడ్డ మల్లయ్య. కూస సాయిబాబు, పెంతల రాజు, చాపల మధుకర్, నిలుగొండ సూరయ్య, మేడిద అశోక్, అరిగెల సోమయ్య, ముస్కు బుచ్చయ్య, నాగేల్లి రాములు, చెవ్వ మల్లయ్య, కూస కరుణాకర్, గుంటి రాజేందర్, తుమ్మలపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ పోలీసు అధికారులు శాంతి భద్రతల పరిరక్షణ కోసం హెచ్ సీ యు భూముల సమస్యపై నిర్వహించాల్సిన కార్యక్రమానికి ముందు బీజేపీ నేతలను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ చర్య శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడటానికి తీసుకున్నదని పోలీసులు తెలిపారు.అధికారిక సమాచారం ప్రకారం నిఘా వివరాలు భద్రతా ఆందోళనల ఆధారంగా కీలక బీజేపీ నేతలను మంగళవారం ఉదయం అరెస్టు చేశారు. ప్రజా శాంతి నిత్య జీవన వ్యవహారాలకు భంగం కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.అయితే బీజేపీ నేతలు ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ ఇవి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలని అధికార పార్టీ అణచివేత విధానంలో భాగమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేయడానికి పోలీసు విభాగాన్ని దుర్వినియోగం చేస్తోందని వారు పేర్కొన్నారు.సీనియర్ బీజేపీ నేత కుత్బుల్లాపూర్ అసెంబ్లీ మాజీ కన్వీనర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ....మా నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ అణగదొక్కే దురుద్దేశంతో ఈ చర్యలు చేపడుతున్నార అని వ్యాఖ్యానించారు.పోలీసులు ఈ అరెస్టులను కేవలం ముందస్తు జాగ్రత్త చర్యగా వివరిస్తూ నిర్దిష్ట సమయంలో వారిని చట్టపరంగా విడుదల చేస్తామని స్పష్టం చేశారు.ఈ ఘటనతో రాజకీయ వివాదం చెలరేగడంతో బీజేపీ కార్యకర్తలు తమ నాయకుల అరెస్టుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు.దీంతో రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ మరింత పెరిగింది.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీజేపీ నాయకుల జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసిన వారిలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్లజై శంకర్ గౌడ్, జీడిమెట్ల డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు పులి బలరాం, 129 సూరారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కేశవ్ యాదవ్, సురేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సైదులు, భారతి, గుడియా, స్వాతి, సరోజినీ, దీపక్, సాయి దిలీప్ తదితరులు ఉన్నారు.

# మీడియా అండ్ కమ్యూనికేషన్స్ అడ్వైజర్‌గా అల్లం నారాయణ

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖలో మరో కీలక పరిణామం. మీడియా అండ్ కమ్యూనికేషన్స్ అడ్వైజర్‌గా ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణను నియమించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ సర్కారు నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.అల్లం నారాయణకు కేబినెట్ ర్యాంకులో ఈ హోదాను ప్రకటించే అవకాశాలున్నాయి. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల తరఫున కీలక పాత్ర పోషించిన ఆయనను సముచితంగా గౌరవించాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ సర్కారు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల ప్రొఫెసర్ కోదండరాం,అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజలతో పాటు అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వీసీగా ఘంటా చక్రపాణిలను ప్రజాపాలనలో సముచితంగా గౌరవించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమంలో, మీడియా రంగంలో విశేష సేవలందించిన అల్లం నారాయణ అనుభవాన్ని ప్రజాపాలనలో భాగస్వామ్యం చేయాలని రాష్ట్ర సర్కారు మీడియా అండ్ కమ్యూనికేషన్స్ అడ్వైజర్‌గా నియమించాలని భావిస్తున్నట్టు సమాచారం.త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నట్టు తెలిసింది.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



ప్రజాపాలనా పోలీసుల,బుల్డోజర్ల రాజ్యమా

ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్, తిగుళ్ల శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మంగళవారం తెల్లవారు జామున నుండి ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల నాయకుల అరెస్టులను ఖండించిన ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల్ అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్ తిగుళ్ల శ్రీనివాస్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలను ఆపాలని వందలాది మంది పోలీసులు, జేసీబీలు,బుల్డోజర్లతో వేలాది వృక్షాలను నేలకూర్చడంతో పాటు,నెమళ్ళు,దుప్పులు, జింకలు అరుదైన పక్షిజతుల ను అక్కడి నుంచి తరలించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది మంది మేధావులను తయారు చేసే యూనివర్సిటీ భూములను వేలం వెయ్యడం సరైన నిర్ణయం కాదని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలినీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం అక్రమ అరెస్టులను ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఖండించడం జరిగింది ఎస్ఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు బర్రె రాజు ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రుద్రగోని మధు బండారు విక్రమ్ నాయకులు మణికంఠ కార్తీక్ వరుణ్ తదితరులు అరెస్టు అయ్యారు.

# మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లక్ష్మీ కాలనీ కి చెందిన ముసలి సమ్మయ్య (27),తండ్రి ముసలి గణపతి కరెంట్ ఆఫీసులో రోజువారీ కూలీ.ఒక నెల రోజుల క్రితం ఎర్రగడ్డ గ్రామంలో మోటారు సైకిల్ యాక్సిడెంట్ జరిగి తలకు తీవ్ర గాయాలు కావడంతో. భద్రాచలం.కొత్తగూడెం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలలో చేర్చి చికిత్స అందిస్తున్నారు.కానీ తలకు గట్టి దెబ్బ తగలడంతో నిమ్స్-హాస్పిటల్ హైదరాబాద్ కు తరలించి సర్జరీ చేయాలి అని అంటున్నారు.ముదుసలి వయస్సులో ఉన్న తల్లిదండ్రులు,ఓ పూరి గుడిసె తప్ప ఏమీ లేని పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం మీకోసం మేమున్నాం టీం ను ఆశ్రయించడంతో, ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి పలువురు దాతల నుంచి సేకరించిన 12,000/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు బీవీ ప్రతాప్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా తలా ఓ చేయి వేసి సహాయమందిస్తే వారు అవలీలగా స్వాంతన పడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, ఎర్రమిల్లి కిరణ్ కుమార్, కవ్వాల రాము, సొల్లంగి నాగేశ్వరరావు,మచ్చ సురేష్,దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఉన్న భర్త భార్యను గొడ్డలితోనరికిచంపాడు.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య):



గుర్రంపోడు మండల తెరాటి గూడెం గ్రామంలో దారుణ హత్య జరిగింది. మద్యం మత్తులో మాట మాట పెరిగి భార్యను అరుణ (42),భర్త గొడ్డలితో నరికి చంపాడు.

# దైవ చింతనతో దుర్వ్యసనాలు తగ్గించడమే దీక్షల ఉద్దేశం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



దైవ చింతనతో దుర్వ్యసనాలు తగ్గించుకోవడమే దీక్ష ఉద్దేశమని పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు.రాయికల్ మండలం చింతలూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం లో మంగళవారం పలువురు యువకులు ఆంజనేయ స్వామి దీక్ష తీసుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారణ చేశారు .ఈ సందర్భంగా చెరుకు మహేశ్వర శర్మ మాట్లాడుతూ, మనిషి తాను అనుసరిస్తున్న జీవన విధానమును మరింత వృద్ధి చేసుకోవడానికి నియమముగా నడుచుకొను విధమును దీక్ష అంటారని తెలిపారు. హైందవ ధర్మంలో,ఆధ్యాత్మిక వృద్ధికి దైవ దీక్షలు అనుసరణీయమని చెప్పారు. దైవ చింతన ద్వారా మానసిక ఉన్నతిని సాధించి సమాజం లో ధర్మవంతులైన పౌరులుగా ఎదగడానికి మన పూర్వీకులు అనుభవజ్ఞులైన గురువులు సూత్రీకరించినవి దీక్షలని వివరించారు.హనుమాన్ దీక్షలు, అయ్యప్ప దీక్షలు, శివ దీక్షలు, భవానీ దీక్ష ,సేవాలాల్ దీక్ష వంటి వాటి వల్ల యువతలో సేవా భావం సమైక్యత, ధర్మముగా జీవించడం అలవడుతుందని అన్నారు.ఏ పని అయినా ఒక నియమముగా, 5,11,21, 40 రోజులు చేస్తే అదే అలవాటుగా మారుతుందని తెలిపారు నియమబద్ధంగా,సంస్కారంతో భక్తిగా దీక్షలు తీసుకున్న వారు తాము చేసే వృత్తి లో ఉన్నతిని సాధిస్తారని దీక్షా స్వాములు విశ్వసిస్తారు .ఈ దీక్ష లో దండ్ల రవి, ఉప్పు రాకేష్ అల్లెపు రఘు ముక్కల సాయిలు, కొత్తనరేందర్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పై ఫిర్యాదు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు మరియు 420 హామీలను నెరవేర్చని సీఎం రేవంత్ రెడ్డి పై. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పైకేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.ఈ సందర్భంగా చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల పేరుతో అధికారం లోకి వచ్చి నేటికి 15 నెలలు ఆనాటి పీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆనాటి సీఎల్పీ లీడర్ ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికలలో గెలిస్తే 6 గ్యారెంటీలలోని 13 అంశాలను అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే అమలు చేస్తామని కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను సంతకాలు చేసి మరీ ప్రజలకు ఇచ్చినారు.కానీ అధికారంలోకి వచ్చిన తరువాత హామీల అమలు అదిగో ఇదిగో అని చెప్పుచూ డైవర్షన్ రాజకీయాలకు తెరలేపినారు.అసెంబ్లీ సాక్షిగా తులం బంగారం ఇవ్వలేము కొత్త పెన్షన్లు ఇవ్వలేము ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వలేము రైతు రుణమాఫీ అయిపోయింది అని తేల్చి చెప్పేసినారు పేద ప్రజలను రైతులను, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసినందుకుగాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మీద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మీద కేసు నమోదు చేయవలసిందిగా ప్రజల పక్షాన చర్ల బి.ఆర్.ఎస్.పార్టీ పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోదండరామయ్య.పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు. పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్.దినసరపు భాస్కర్ రెడ్డి..తెల్ల లక్ష్మీనారాయణ.తోటపల్లి మాధవరావు. పంజా రాజు. కాకి అనిల్. తోటమల్ల రవి. తడికల బుల్లేబ్బాయి.వేములవాడ కృష్ణ. సంత పూరి సతీష్ .కుంజ చంటి. ఆంబోజి సతీష్. కట్టం కన్నారావు. విజయరావు.గాదంశెట్టి కిషోర్. కుక్క దప్పు సాయి.ఆర్ఎంపీ రాజు.సిద్ధి సంతోష్.తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కలిసిన ప్రజలు.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)






పాత మంచిర్యాల మంగళవారం డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ఆదేశాలతో లాంఛనంగా ప్రారంభించారుఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించామాని. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని,పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, పాత మంచిర్యాల ప్రజలు పాల్గొన్నారు..

# బండ రామేశ్వరపల్లిలో రక్తదాన శిబిరం విజయవంతం

27 యూనిట్ల రక్త సేకరణ..రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేత..ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.







కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం బండ రామేశ్వర్ పల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్త విలువల కొరత కారణంగా మాజీ సర్పంచ్ భాశెట్టి మీనా నాగరాజు సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ వేసవి కాలం రావడంతో ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు లేకపోవడంతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,ఆపదలో ఉన్న వారి కోసం రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని,రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వస్తేనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు,ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న బాశెట్టి నాగరాజును సన్మానించడం జరిగింది.27 యూనిట్ల రక్తాన్ని సేకరించి రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాన సమూహ ఉపాధ్యక్షులు వెంకటరమణ,టెక్నీషియన్లు అమర్ ప్రమోద్,నాయక్,పోషెట్టి,ఫయాజ్ గ్రామంలోని యువజన సంఘాల సభ్యులు,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# సేవ కార్యక్రమాల్లో ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు.. ఆపత్కాలంలో ఆపన్న హస్తం.. అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు నిత్యవసరాలు అందజేత..

దుమ్ముగూడెం/ ప్రజా గొంతుక



సామాజిక సేవలో మేము సైతం.. అంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోగల చర్ల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్లలో 2002/2004 సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ అండ్ బైపిసి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల బృందం ఆపత్కాలంలో ఆపన్న హస్తం అందించేలా.. విపత్కర పరిస్థితుల్లో తోడుగా మేమున్నాం అనే కొండంత భరోసాను అందించేలా.. అగ్ని ప్రమాద బాధితుల కుటుంబాల కష్టాల్లో పాలుపంచుకునేలా ఓ సామాజిక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళితే.. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో గల పిరాయి గూడెం గ్రామంలోని అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు తమ వంతు సామాజిక బాధ్యతగా నిత్యవసరాలు రూపంలో చిరు సహాయాన్ని అందజేశారు. గ్రామంలో గల అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలైన వారికి ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ మంచి నూనె, కారం, పసుపు, ఉప్పుతో పాటుగా కూరగాయలను కేజీ చొప్పున అందజేశారు. చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్స్'ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడారు. ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల సేవాభావన్ని కొనియాడారు. బాధలో ఉన్న వారికి ఓదార్పుగా పూర్వ విద్యార్థులు అందించిన సహాయం మరువలేనిదనిఉన్నార అన్నారు. పూర్వ విద్యార్థులు చేసిన సహాయాన్ని కొనియాడుతూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్ ఆకుల లక్ష్మీపతిరావు, తాజా మాజీ ఉపసర్పంచ్ వాగే ఖాదర్ బాబా, యూత్ నాయకులు తెల్లం హరికృష్ణ, ముక్కెర శ్రీనివాస్, కారం నవీన్, ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల బృందం ప్రతినిధి గోసుల నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు భూముల విషయం లో...

రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలి,బిఎస్పి జిల్లా యువ నాయకులు బండారి యస్.రాజు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11( ప్రజా గొంతుక):




గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్ర%శీ% లో ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాలు భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణిచివేత చర్య అని జిల్లా యువ నాయకులు బండారి యస్.రాజు అన్నారు.తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది అన్నారు.హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థులపైన, యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్నది వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగాభూములకబ్జాకుఆరాటపడుతున్నదో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన...

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1( ప్రజా గొంతుక ):




గద్వాల జిల్లా కేంద్రంలోని తెలుగు పేటకు చెందిన తెలుగు సత్యమ్మ మరియు లింగబాయి కాలనీకి చెందిన రిటైర్డ్ టీచర్ చిలువేరి చంద్ర ప్రకాశ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మృతులకు పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...వీరి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,భాస్కర్ యాదవ్, కోటేష్,టిఎన్ఆర్ జగదీష్, చేపల చిన్న,భాస్కర్ లు తదితరులు ఉన్నారు.

# దుర్గమ్మ ఆలయానికి గ్రానైట్ అందజేసిన చిలువేరు సమ్మి గౌడ్

అడిగితే లేదనకుండా సహాయం చేసే సహృదయుడు చిలువేరు సమ్మి గౌడ్ - మాజీ వార్డు సభ్యులు బద్రు నాయక్ మండలంలోని పలు ఆలయాలకు విరాళాలు అందజేసిన మనసున్న వ్యక్తి సమ్మయ్య గౌడ్ - మాజీ వార్డు సభ్యులు బాలు నాయక్ ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఏప్రిల్/1

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి గుడి తండా లో నిర్మిస్తున్న కనకదుర్గమ్మ ఆలయానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గ్రానైట్ అందజేశారు. ఈ సందర్భంగా తండావాసులు శాలువాతో సత్కరించి దుర్గమ్మ ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుతూ మాజీ వార్డు సభ్యులు బద్రు నాయక్ మాట్లాడుతూ మండలంలోని ఎన్నో గ్రామాలకు అడిగితే లేదనకుండా సహృదయంతో గ్రానైట్ లేదా విరాళాలు అందించి ఆయా గ్రామాల గ్రామదేవతల ఆశీస్సులు ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి అని అన్నారు.అదేవిధంగా మాజీ వార్డు సభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ ఏమీ ఆశించకుండా నిస్వార్ధమైన ప్రేమతో నిరుపేదలకు సహాయాన్ని అందించడమే కాకుండా ఎవరు అడిగినా సరే వెంటనే స్పందించి అడిగిన ప్రతివారికి ఆలయాల నిర్మాణాలకు తన వంతు సహాయంగా విరాళాలు అందజేయడంలో ముందుండే వ్యక్తి సమ్మి గౌడ్ అని ఇలాంటి వ్యక్తికి ప్రజలు ప్రజాక్షేత్ర పాలనలో అవకాశం కల్పిస్తే ప్రతి గ్రామం అభివృద్ధి దిశలో ఉంటుందని,వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో బానోత్ బద్రు,బానోతు వెంకన్న (డోజర్), గుగులోత్ బద్రు,భూక్య రవి,బానోత్ మోహన్, బానోత్ సుక్య,తేజావత్ పవన్,బానోత్ రమేష్, బాధావత్ వెంకన్న భానోత్ తులసి రామ్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం సిపిఎం.

మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న కొండూరు గ్రామ శాఖ కార్యదర్శి చింతల సుదర్శన్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్రంలో సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని నేడు రాష్ట్ర ప్రభుత్వం వేలానికి ప్రవేశపెట్టిందో దాన్ని సిపిఎం పార్టీగా నిరసిస్తూ యూనివర్సిటీ భూములను అమ్మ వద్దని చెప్పేసి అటవీ శాఖను కాపాడాలని అడవిలో ఉన్న జంతువులను పక్షులను వన్యప్రాణులను రక్షించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నకోడూరు గ్రామ శాఖ కార్యదర్శి చింతల సుదర్శన్ డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులను తెల్లవారుజామున అరెస్టు చేయడం జరిగింది అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అరెస్ట్ చేసిన విద్యార్థు సంఘం నాయకులను తక్షణమే విడుదల చేయాలి యూనివర్సిటీ భూములను వేలం వెయ్యొద్దని వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా...

మద్దాల ప్రభాకరరావు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి వై యఫ్ ఐ) జిల్లా అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలన్ని ఆపాలని భూముల అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని చేసే ఆలోచన మంచిది కాదని ప్రభుత్వ భూముల్లో పేదలు సెంటు రెండు సెంటుల్లో గుడిసెలు వేసుకుని నివాసం చేస్తుంటే ఆ గుడిసెలు తగలబెట్టి నిర్బంధించి వారు ప్రజాధనం దోసుకుంటున్నారని పెద్ద ఎత్తున వారి మీద దమన కండ చేసే ఈ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం లోకి ఎట్ల దిగిందని రియల్ ఏస్టేట్ వ్యాపారం ఆపి ప్రజా పాలన చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డి వై యఫ్ ఐ) జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు డైమండ్ చేశారు. అధికారం బలంతో వామపక్ష విద్యార్థి యువజన నాయకులపై ముందస్తు అరెస్టులు నిర్బంధాలు విధించిన ప్రభుత్వ ఆస్తీని అమ్మలేరని రానున్న తరాలకు ఈ ఆస్తులు కాపాడి ఈ సంపదను అందిస్తామని మద్దాల ప్రభాకర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.






## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

# మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్

ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం:- ఎమ్మెల్యే మురళి నాయక్
ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఏప్రిల్ /1

రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకాన్ని లిముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు,నేడు కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలో ప్రజా ప్రభుత్వం పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన లిమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పిసిసి సభ్యులు దశ్రు నాయక్,బండారు వెంకన్న,బండారు దయాకర్, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,ఎమ్మార్వో దామోదర్ రెడ్డి, సంబంధిత అధికారులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులపై పోలీసుల దాడులు ఖండించాలి

ప్రజా పాలన ప్రభుత్వం లో అక్రమ అరెస్టు లా..ప్రజా గొంతుక ఏప్రిల్ 1 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి:రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అక్రమంగా వేలం వేస్తే చూస్తూ ఊరుకోబోమని డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు నిమ్మల మధు,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అనుముల సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి విధానాన్ని నిరసిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు విద్యార్థి యువజన సంఘాలు పిలుపులో భాగంగా ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా తెల్లవారుజామున విద్యార్థి,యువజన సంఘాల నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.సెంట్రల్ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం కాకుండా భూములను కాపాడుకోవాలని భూములను అమ్మకానికి పెడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ఇక పై అక్రమ అరెస్టులు ఉండబోవని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు స్వేచ్ఛ కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తెలిపారని ఇప్పుడు మాట తప్పి ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యార్థి,యువజన నాయకులను ప్రశ్నించే గొంతులను పోలీసుల అరెస్టులతో అణిచివేయాలని చూస్తే భయపడేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత పథకాల కోసం సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకారాల భూములను వేలం వేయాలని చూస్తే సహించే లేదని అన్నారు.సెంట్రల్ యూనివర్సిటీ పార్లమెంట్ లో బిల్లు పెట్టి పాస్ చేసిన ఏకైక సెంట్రల్ యూనివర్సిటీ గ్రీన్ హౌస్ ఆఫ్ గా పిలుస్తారని ఈభూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాలని అప్పటి భారత ప్రభుత్వం సూచించిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ భూములను తాకట్టు పెట్టాలని చూస్తుందని ఈ విధానాలను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.సెంట్రల్ యునివర్సిటీ భూములను పరిరక్షణ కోసం అమ్మకానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూన్న విద్యార్థి,విద్యార్థినిలపై విచక్షణ రహితంగా దాడులు నిర్బంధాలను ఖండించాలని డిమాండ్ చేశారు.సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకై భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతావని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి చరణ్,పండా రామ్ చరణ్,కీసరి స్వాతి,సూర్య, తదితరులు పాల్గొన్నారు.




# హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు...

కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోనెగండ్ల జగదీష్,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1(ప్రజా గొంతుక):




ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే అందరికీ కావాల్సిన మిత్రుడు గోనెగండ్ల జగదీష్ ఎలాంటి కల్మషం లేని మనిషి, నిస్వార్థ పరుడు, నమ్మిన సిద్ధాంతం కోసం నిస్వార్థంగా పనిచేసే గుణం, ఏ సమయం అవసరం వచ్చిన తనకు సాధ్యమైనంత వరకు వెంట ఉండే హితుడు...మంచి మనసు..చెరగనిచిరునవ్వు..కల్లాకపటం తెలియని వ్యక్తిత్వం..కల్మషం లేని ఆదరణ..చెడు తలంపుఎరుగనిమనస్తత్వం..ప్రేమాభిమానాలు కురిపించే నైజం...ఇవన్నీ కలబోసే ఏకైక వ్యక్తిత్వం కలిగిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోనెగండ్ల జగదీష్ కు బంధువులు మిత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇతరత్రా వారు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ గొర్ల ఖాన్ దొడ్డి గ్రామంలో.

గట్టు మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి ప్రారంభించారు.
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1(ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది అలాగే క్రీడలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది. నేడు గట్టు మండలం గొర్లఖాన్దొడ్డి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ తిక్క తాత జాతర సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన గట్టు గ్రామ మాజీ సర్పంచ్ యు.ధనలక్ష్మి కృష్ణమూర్తి గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో శ్రీశ్రీశ్రీ తిక్క తాతజాతరసందర్భంగాజిల్లాస్థాయి కబడ్డీపోటీటోర్నమెంట్కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.తదుపరి అనంతరం గట్టు మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తిక్రీడాకారులు యువత గ్రామ పెద్దలు నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గట్టు మాజీ సర్పంచ్ మాట్లాడుతు...మన తెలంగాణ ప్రభుత్వం క్రీడలు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది. ప్రతి ఒక్క క్రీడాకారుడు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వెళ్లాలని నేను ఆకాంక్షిస్తున్నాను,భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో ఆటలు పాటలు ఆడి అత్యంత స్థాయికి ఎదగాలని మీ గ్రామానికి మీ ప్రాంతానికి మంచి పేరుతీసుకురావాలనికోరుకుంటున్నాను. ఓడిపోయిన ఓటమి విజయానికి అది ఒక తొలిమెట్టని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రధాన్యత ఇస్తుందని గుర్తు చేశారు.గొర్లఖాన్దొడ్డి మాజీ ఎంపిటిసి వెంకటన్న గౌడ్,మాజీ ఎంపిటిసి బొజ్జయ్య నాయుడు,బోయ దేవన్న,ప్రభు కేకేసి వీరేష్,ఎల్లప్ప,గొర్లఖాన్దొడ్డి గ్రామ పెద్దల, యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకం

– ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం– పెద్దపులి నాగారం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేసిన తీగల అనిత హరినాథ్ రెడ్డి– మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కావలి దశరథ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేసిన అనితరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)





దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకం, రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని ఉద్యమకారుల రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి అన్నారు. మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి. దశరథ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నబియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ అనిత రెడ్డి మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కావలి దశరథతో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తీగల. అనితహరినాథ్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కావలి దశరథ, గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, మహమ్మద్ అన్వర్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్, కొత్తపల్లి సిద్ధులు గౌడ్ మాజీ వార్డ్ సభ్యులు, మహమ్మద్ బిస్మిల్లా ఖాన్, మహమ్మద్ సాకేర్ ఖాన్, కావలి శ్రీశైలం, మహమ్మద్ అబ్బాస్ ఖాన్, షేక్ ఫైజాల్, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రేషన్ షాప్ డీలర్.... మమ్మద్ జాబేర్ ఖాన్, పెద్దపులి నాగారం

# కొత్త రేషన్ కార్డులపై ప్రధాని ఫోటోను ముద్రించాలి.

సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది..ప్రజా గొంతుక/మల్యాల



మల్యాల: తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన రేషన్ కార్డుల మంజూరు కార్యక్రమంలో భాగంగా జారీ చేసే కార్డులపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి ఫోటోను ముద్రించాలని భారత ఆహార భద్రత చట్టం ప్రకారం నిరుపేదలకు పదివేల కోట్లు సబ్సిడీ ఇచ్చి ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణి చేస్తే అది రాష్ట్ర ప్రభుత్వం యొక్క గొప్ప అని చెప్పుకోవడం సిగ్గుచేటని సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అన్నట్లుగా ఉందని బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం విమర్శించారు.. గత అయిదు సంవత్సరాలనుండి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కార్యక్రమం కింద తెలంగాణాలోని మూడు కోట్ల యాభై లక్షల మందికి ప్రతి నెల ఆరు కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. కాబట్టి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి ఫోటో సంభంధిత శాఖ మంత్రి ఫోటోతో పాటు ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి ఫోటో కూడా ముద్రించాలని గాజుల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిలో తొంబై శాతం నిధులు కేంద్రానివేనని అభివృద్ధి పనులు జరిగిన చోట కేంద్ర ప్రభుత్వం వాటాను రాష్ట్ర ప్రభుత్వం వాటాను సూచించే బోర్డులను ఏర్పాటు చేసి పారదర్శకమైన పాలనను అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణను చిన్న చూపు చూస్తుందని అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని గ్రామాల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తుంటే అవి రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని ఎమ్మెల్యేలు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణం జరిగిన ప్రతి చోట ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు నిత్యావసర సరుకులు పంపిణి చేసే ప్రతి చోట ముఖ్యమంత్రి ఫోటోతో పాటు ప్రధానమంత్రి ఫోటోను ఉంచాలని అన్నారు.

# చివరకు అన్నీ అమ్ముకొని రేవంత్ ఇటలీ పారిపోవడం ఖాయం..డాక్టర్ శ్రీనివాస్ సోలంకి సంచలన ఆరోపణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్ సోలంకి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ భూములు, ఆస్తులు అన్నీ అమ్ముకుంటూ పోతే.. హైదరాబాద్ విశ్వనగరంగా ఎలా మారుతుందని ప్రశ్నించారు. హెచ్సియు భూములను ప్రియాంకా గాంధీ భర్త అయిన రాబర్ట్ వాద్రాకు కట్టబెట్టే కుట్రకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపాడని ఆయన ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి తన పదవి కాపాడుకోవడానికి, సోనియా గాంధీ దగ్గర మెప్పు పొందడానికి రూ.40 వేల కోట్ల భూమిని కేవలం రూ.20 వేల కోట్లకే రాబర్ట్ వాద్రా బినామీకి అమ్ముతున్నాడని అయన సంచలన వ్యాఖ్యలు చేశారు. గత సీఎం కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారని.. అసలేం మారలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసీఆర్ పై నిప్పులు చెరిగారు.. ఇప్పుడు ఆయన కూడా అదే పనిచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ దోచుకోగా.. మిగిలిన సంపదను కాంగ్రెస్ దోచుకుంటోందని ఆయన ఆరోపించారు. భూములను రక్షించడం ప్రభుత్వ బాధ్యత కానీ.. అమ్ముకోవడం కాదని అన్నారు. తక్షణమే భూములు అమ్ముకోవాలన్న ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ విద్యార్థులను పరామర్శించడానికి బిజెపి ఎమ్మెల్యేలు నాయకులు వెళ్తుంటే అడ్డుకోవడం ఏంటని మండిపడ్డారు.. ఇది ప్రజాపాలనా..? లేక నియంత పాలనా..? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ప్రమాదమే అని.. ఈ రెండు పార్టీల వైఖరిలను ప్రజలు గమనించాలని కోరారు. భవిష్యత్‌లో ఈ భూములన్నీ అమ్ముకొని.. రేవంత్ రెడ్డి ఇటలీ పారిపోవడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్ సోలంకి ఆరోపించారు. హెచ్‌సీయూ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# భారీగా చేరుకున్న బీజేవైఎం నాయకులు

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో విజయవంతమైన "చలో యూనివర్సిటీ భూములను అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ బీజేవైఎం నిరసన ప్రదర్శన బీజేవైఎం నాయకులపై పోలీసుల లాటీ చార్జ్, దాడి "కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలని ప్రణాళికలు చేస్తున్నది"సెవెళ్ళ మహేందర్:భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతాం ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తున్న భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) శుక్రవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో (%ఎజఖ%) నిరసన ప్రదర్శన నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, యూనివర్సిటీ భూములను అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరారు. "చలో %ఎజఖ%" కార్యక్రమాన్ని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు. సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలని ప్రణాళికలు చేస్తున్నది. దీనికి విరుద్ధంగా భారతీయ జనతా యువమోర్చా ఎన్ని ఉద్యమాలైనా చేయడానికి సిద్ధంగా ఉంది" అని స్పష్టం చేశారు. బీజేవైఎం కార్యకర్తలపై పోలీసుల లాటీ చార్జ్, యూనివర్సిటీ ప్రాంగణంలో బీజేవైఎం కార్యకర్తలపై పోలీసులు లాటీ చార్జ్ చేసి, దాడి చేసిన సంఘటన సంభవించింది. దీనిపై స్పందిస్తూ, బీజేవైఎం నాయకులు ఈ చర్యను "సిగ్గుచేటు" అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని, బీజేవైఎం తెలంగాణ నేతృత్వం యూనివర్సిటీ భూములను కాపాడుకోవడానికి మరిన్ని ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు,సెవెళ్ళ మహేందర్ తెలియజేశారు.

# ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ నిలుపుదల చేయాలని కోరుతూ ఏప్రిల్ 8వ తారీఖున హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి పిలుపునిచ్చారు. 2024 నుండి చతిస్గడ్ రాష్ట్రంలో ముఖ్యంగా దండకారణ్యం అడవి ప్రాంతాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పెద్ద ఎత్తున ఆదివాసీలపై హింస దౌర్జన్యకాండ కు పాల్పడి ఆదివాసులను ఎన్కౌంటర్ల పేర్లు హత్యలు చేయడం నిత్య కృత్యంగా మారిందని మైనింగ్ కంపెనీలను సంతోషపెట్టడానికి ఆపరేషన్ కగార్ని తీసుకొచ్చారని అడవి ప్రాంతాలలో రెండు కిలోమీటర్ల కు ఒక బేస్ కంపెనీ ఏర్పాటుచేసి లక్షలాదిమంది సైనిక బలగాలతో నిత్యం దాడులతో ఆదివాసి సమాజాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మావోయిస్టులను నిర్మూలించే పేరుతో ఆదివాసి సమూహాన్ని నిర్మూలించే కుట్రలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయి ఆదివాసులను హత్యలు చేస్తూ ఎన్కౌంటర్ అని ముద్దు పేరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనుషులు చనిపోతే డిజె సౌండ్ తో నృత్యాలు చేయడము సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకొని తినడం మనసుల్లో పెరుగుతున్న కూరత్వానికి పరాకాష్ట అని అభివర్ణించారు. హైదరాబాదులో ధర్నా కార్యక్రమానికి కవులు కళాకారుల మేధావులు రచయితలు విద్యావతులు ప్రజాస్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వైరా సబ్ డివిజన్ కార్యదర్శి ఎస్కే కాసిం వి వి రావు విజయ్ నవీన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ లో రేషన్ షాప్-2 వద్ద సన్న బియ్యం పంపిణీ ప్రతి అర్హుడికి సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి %-% ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సన్న బియ్యం పథకం ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారం %-% యువ నాయకులు మురళీకృష్ణ ప్రజా గొంతుక/శంషాబాద్



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం ఎనిమిదో వార్డులో గల రేషన్ షాప్-2 లో, 8వ వార్డు మాజీ కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి, యువ నాయకులు తోకల మురళీకృష్ణతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడికి సన్న బియ్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. యువ నాయకులు తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ, సన్న బియ్యం పథకం ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారం లభిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం దళారులకు చేరకుండా ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. గణేష్ గుప్తా, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోలన్ సుష్మా మహేందర్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ అజయ్, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు హాజరయ్యారు.

# ప్రజాపాలనలోముందస్తుఅరెస్టులా

బోళ్ల సుదర్శన్ బిజెపి మండల అధ్యక్షులు
వలిగొండ ఏప్రిల్ 1 ప్రజా గొంతుక ప్రతినిధి



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలాన్ని ఆపాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ.మండల అధ్యక్షులు బోళ్ల.సుదర్శన్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి పాలన చేతగాక ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వ ఆసులైనటువంటి యూనివర్సిటీ భూములు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను అమ్మకాన్ని పెట్టి ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వారికి దార దాతత్వం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు బిజెపి ఎమ్మెల్యేలను బీజేవైఎం నాయకులు అక్రమంగా చేయడం జరిగిందని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారని ఆయన ఘాటుగా విమర్శించారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీలో ఒక మాట రాష్ట్రంలో మరో మాట మాట్లాడడం ద్వంద.విధానాలకు నిదర్శనమని ఆయన అన్నారు..



# 'వర్ఫ్ బోర్డు బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి'

జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వర్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని నాగర్ కర్నూలు జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. బిల్లై ప్రతిపక్షాల అభిప్రాయాలు వినకుండా పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ప్రయత్నాలు చేయడం ఎంతవరకు సమంజసం అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



# తేజస్విని రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మనోహర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 01 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మాందారిపేట గ్రామానికి చెందిన తేజస్విని రెడ్డి గ్రూప్1 ఫలితాలలో రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు సాధించారు ఈ సందర్భంగా తేజస్విని రెడ్డికి బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారితోపాటు దోయిపూడి శ్రీనివాసరావు, చొక్కారావు ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీల రిజర్వేషన్ కై దీక్ష.

పాల్గొన్న బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 1:

ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర సత్య గ్రహ దీక్ష బీసీలకు 42/ శాతం రిజర్వేషన్ దేశం మొత్తం వ్యాప్తంగా అమలు చేయాలని చెప్పి హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,అంబేద్కర్ బహుజన సంఘం అధ్యక్షులు కుంగారి నరహరి గారు సామాజిక ఉద్యమకర్త గడ్డం మోహన్ రెడ్డి,జక్కని సంజయ్,న్యూ బిసి ఇంటర్నేషనల్ వస్తాపక డిపి మండల్ మనవడు సూరత్ మండల్ అదే విధంగా వి హనుమంతరావు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిఐసిసి సెక్రెటరీ వీళ్ళందరూ కలిసి పాల్గొని మంగళవారం రోజున రిలే నిరాహారదీక్ష పడితే అక్రమంగా భక్తుల సిద్దేశ్వరునిఅరెస్టు చేయడం జరిగింది. కార్యక్రమంలో అందరూ తెలంగాణ భవన్ పార్లమెంటు ముందు అందరూ అగోల్నకు దిగడం జరగింది.




# ముఖ్యమంత్రి మౌనం దేనికి సంకేతం?..

ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనిత రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనిత రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం ఉప్పల్ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ 'తెలంగాణలో మహిళలపై వరుస నేరాలు, దాడులు, అఘాయిత్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో దేవాలయం వద్ద, హైదరాబాదులో జర్మన్ పర్యాటకురాలిపై జరిగిన అఘాయిత్యాలు ఆవేదన కలిగించాయి. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేదని తేటతెల్లమవుతున్నది. మహిళలపై వరుస నేరాలు రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని సూచిస్తున్నాయి. రాష్ట్రంలో మహిళలపై 22 శాతం మేర నేరాలు పెరిగాయని అధికారిక గణాంకాలు చెబుతున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ వైఖరి దేనికి సంకేతం?. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మొద్దు నిద్ర వీడి రాష్ట్రంలో మహిళల భద్రతపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాను' అని ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనిత రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అక్రమ అరెస్టులను ఖండించండి

వలిగొండ ఏప్రిల్ 1.ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అక్రమణ పై అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలు మానుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి.స్వామి హెచ్చరించారు. యూనివర్సిటీ భూముల సంరక్షణ కోసం నిర్వహించబోయే ధర్నాకు ముందస్తుగా వలిగొండ మండల నాయకులను అక్రమంగా అక్రమంగా అరెస్టు చేయడం పట్ల తీవ్రంగా విమర్శించారు

# మాజీ ఎంపిటిసి యాదయ్యని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ప్రజా గొంతుక/ రంగారెడ్డి జిల్లా





కేశంపేట మండలం తొమ్మిది రేకుల మాజీ ఎంపిటిసి యాదయ్య తల్లి నాగిళ్ల లక్ష్మమ్మ ఇటీవల కాలంలో మరణించగా, ఎమ్మెల్సి నవీన్ రెడ్డి యాదయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి నవీన్ రెడ్డితో పాటు, కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్, కేశంపేట మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పాపిరెడ్డి గూడా మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, నాయకులు నాగిళ్ళ వెంకటేష్, విలేజ్ ప్రెసిడెంట్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థులు ఫైజాన్, ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, యాదగిరి, భాస్కర్, కృష్ణ, మంగలి కృష్ణ, కావాలి రాములు, బాలయ్య తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కు సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 01 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో బదిలీపై వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్ కు ఘనంగా సన్మానించిన సీఐ మరియు ఎస్ఐ వివరాల్లోకి వెళితే శాయంపేట మండలంలోని పోలీస్ స్టేషన్లో రంజిత్ కుమార్ కానిస్టేబుల్ గా గత ఐదు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తూ అందరితో స్నేహపూర్వ కంగా ఉంటూ తనదైన ముద్ర వేసుకున్నన్నారు ఈ సందర్భంగా ఇటీవల జరిగినటువంటి బదిలీలలో రంజిత్ కుమార్ వేరే మండలం పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడంతో సీఐ రంజిత్ రావు ఎస్సై పరమేశ్వర్ మరియు పోలీస్ సిబ్బంది రంజిత్ కుమార్ ను ఘనంగా సన్మానించారు.



# కేంద్రంపై పోరుకు ఢిల్లీ బయలుదేరిన నర్సంపేట నియోజకవర్గ బీసీ సంఘం శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

బీసీలకు 42% పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టాన్ని చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు ఈ నెల 2వ తేదీన హలో బీసీ చలో ఢిల్లీ ధర్నా కార్యక్రమం ఢిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్ వద్ద బిసి పోరుగర్జన తో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి నర్సంపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బిసి సంక్షేమ సంఘం నాయకులతో పాటు బీసీ శ్రేణులు మంగళవారం కాజీపేట రైల్వే స్టేషన్ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగిందని నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల నాయకులు చెన్నూరి రవి ముదిరాజ్, చెన్నారావుపేట మండల నాయకులు మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్, మారపాక రమేష్, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి, కోడూరి శ్రీదేవి, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్, బీసీ సంఘం నాయకులు, కారుపోతుల వీర భద్రయ్య, బండి వెంకటేశ్వర్లు, చాగంటి రమేష్, అమ్మ రమేష్, బర్ల యాకయ్య లతోపాటు బీసీ లు పాల్గొన్నారు.



# హాస్పటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిహెచ్ఎంవో అప్పయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 01 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రాథమిక వైద్యశాలను "ఆరోగ్య మహిళా క్లినిక్ " నిర్వహిస్తున్నందున డిహెచ్ఎంఓ డాక్టర్ అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు మంగళవారం రోజు తనిఖీల్లో భాగంగా వైద్య పరీక్షల కోసం వచ్చినటువంటి పేషెంట్లను వారి ఆరోగ్య సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు అలాగే ఇప్పటివరకు వైద్య పరీక్షలు నిర్వహించినటువంటి. రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి ఓపీ పెంచాలని, వైద్యసేవలకోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించాల్సిన వైద్యసహాయంపై సిబ్బందికి సూచనలు, సలహాలను అందజేశారు వేసవికాలంలో వడదెబ్బ నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ త్వరలో 24 గంటల సేవలను పునరుద్ధరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ అపర్ణ, పారామెడికల్ సిబ్బంది ఆశ వర్కర్లు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా పాలన మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు సారధ్యంలో దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు ఆధ్వర్యంలో రేకంపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు మంద పాల్సన్ ?54500ఈ కార్యక్రమం లో గ్రామ ప్రెసిడెంట్ మాదారపు కన్నయ్య పొన్నం జనార్ధన్ ప్రతాప్ రవి కోటి ప్రశాంత్ చిరంజీవి మలాల్ రావు సుమంత్ రవి, రాజేందర్ బిక్షపతి కిట్టి రవి కుమారస్వామి భగవాన్ రమల్లయ్య రజినీకాంత్ విజయ్ సునీల్ బిక్షపతి ప్రవీణ్ రగు అనిల్ మాహబ్ చిన్న జనార్ధన్ రాజేష్ కుమారస్వామి పవన్ సాంబయ్య రాజిరెడ్డి అశోక్ నాగులు రాజకుమార్ చంటి భాస్కర్ కోర్నెల్ విజయ్ శరత్ తదితరులు పాల్గొన్నారు

# తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం నియోజకవర్గంలోని 125 డివిజన్ డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్ ఆధ్వర్యంలో గాజులరామారంలోని శ్రీరామ్ నగర్ -బి, సుభాష్ చంద్ర బోస్ నగర్ - బి, పి.పి నగర్, లెనిన్ నగర్,శ్రీనివాస్ నగర్, కైసర్ నగర్ చౌక దారుల దుఖానాలలో పేద ప్రజల కోసం సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి,గఫ్ఫూర్,సమీర్ ఖాన్, అజయ్, శ్రీనివాస్ గుప్తా, అసిఫ్, రెహానా బేగమ్, ఖలీమ్, రహీమ్, బోయిని వెంకటేష్, ఐమధ్, పటోళ్ల లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్

రామాంజపూర్‌లో ఉచిత సన్నబియ్యం పంపిణీ ప్రారంభం ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ నేత గడ్డం శేఖర్ యాదవ్ ప్రారంభోత్సవంపేదలకు ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం - గడ్డం శేఖర్ యాదవ్ తెలంగాణలో కాంగ్రెస్ హామీలు నెరవేరుతున్నాయి - జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రజా గొంతుక/



రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం, రామాంజపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి తో కలిసి శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ పేద ప్రజలకు సన్నబియ్యం అందించడం వారి జీవితాలలో ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో ఉచిత సన్నబియ్యం పథకం కీలక పాత్ర పోషిస్తుందని, తెలంగాణ ప్రభుత్వ ప్రజాహిత దృక్పథానికి ఇది నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికీ సన్నబియ్యం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, హమాలీలు, కార్మికులు, మరియు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 7 వ మహాసభ ను జయప్రదం చేయండి. పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 1 కొండమల్లేపల్లి



భవననిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) నల్లగొండ జిల్లా జిల్లా ఏడవ మహాసభ జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం కొండమల్లేపల్లి లోనీ ఏఐటీయుసీ కార్యాలయంలో జరిగిన పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగం లో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయటం జరిగింది. ఈ చట్టాన్ని అమలు చేయించడం కోసం ఎన్నో పోరాటాలు చేస్తూనే ఉన్నాం. నిజమైన కార్మికులు సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకునే విధంగా లేబర్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల బోగస్ కార్మికులకు కూడా లేబర్ కార్డు తీసుకొని లబ్ధి పొందుతున్నారు. ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు తంబూ పడక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున తంబూ విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలి. బోగస్ కార్డులు మొత్తం ఏరి వేయాలి .సంక్షేమ బోర్డులో కోట్ల రూపాయల డబ్బులు ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయడంలో తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి కార్మికులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కాన్పులకు, పెళ్లిళ్లకు, సహజ మరణానికి, ప్రమాదం మరణానికి ఇస్తున్న డబ్బులు పెరిగిన ధరలదృష్ట ఏమాత్రం సరిపోవటం లేదని వాటిని రెట్టింపు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుంది. 50 సంవత్సరాలు దాటిన భవనిర్మాణ కార్మికులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల అడ్డాల వద్ద షెల్టర్ నిర్మించి మంచినీరు, బాత్రూం సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ చట్టాల వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంక్షేమ బోర్డుని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. హక్కుల సాధన కోసం కార్మికులు పోరాటాల్లో పాల్గొనాలీ ఈ రంగం లో పనిచేస్తున్న వేలాది మంది భవన నిర్మాణ కార్మికులకు పెరిగిన ముడి సరుకుల ధరల వల్ల పనులు దొరకక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది. దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వెంటనే కొత్త కార్డు లు ఇవ్వాలి, క్లైయిమ్ ల డబ్బులు మంజూరు చేయాలి. ఆన్లైన్ పొరపాటు వల్ల చాలా తప్పులు దొర్లుతున్నాయని ఆధార్ అప్డేట్ల కోసం రెన్యువల్స్ కోసం రోజుల తరబడి కార్మికులు లేబర్ కార్యాలయాల చుట్టు తిరిగిన పనులు కావడం లేదు. కావున భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరగబోయే పోరాటాల గురించీ ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుంది. తేది 12/04/2025 శనివారం నల్లగొండ ( %వాఎ=% ఫంక్షన్ హాల్ మిర్యాలగూడ రోడ్ )లో జిల్లా 7 వ మహాసభ జరుగుతుంది. కావున జిల్లాలోని భవన మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి ఇంద్రయ్య అమరవాది నగేష్ పాల్వాయి యాదగిరి బొడ్డుపల్లి బిక్షం,భూతరాజు సైదులు ఎస్కే జావేద్ కొండమీద సైదులు పొట్ట ప్రకాష్ చిలక రాజ్ శ్రీను కొంగల వెంకటయ్య బొడ్డుపల్లి శ్రీను టైల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ లింగంపల్లి రాములు గారి జీవితం భావితరాలకు ఆదర్శం

ఎనిమిదో వర్ధంతి సభలో ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య పిలుపు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 1) సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం కందగట్ల గ్రామంలో పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షతన అమరజీవి కామ్రేడ్ లింగంపల్లి రాములు ఎనిమిదవ వర్ధంతి వారి స్తూపం వద్ద నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య వరికుప్పల వెంకన్న హాజరై వారు మాట్లాడుతూ ఎం సి పి ఐ యు ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి రైతు సంఘం రాష్ట్ర నాయకులు కందగట్ల మాజీ సర్పంచి లింగంపల్లి రాములు జీవితం భావితరాలకు ఆదర్శమని కామ్రేడ్ బి ఎన్ ఓంకార్ అడుగుజాడలో ప్రయాణిస్తూ కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా శ్రీరామ్ సాగర్ రెండవ దశ లో వారి యొక్క ఆశయాలను తీసుకొని ఈ ప్రాంతంలో రైతులను కూడగట్టి ఉద్యమాలు నిర్వహించిన మహా నాయకుడు అని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రజల కోసం నిత్యం ప్రజా సమస్యలపై పనిచేస్తూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. ఈ గ్రామంలో పేదలైన బుడిగజంగాల కు ఇండ్ల స్థలాలను ఇప్పించడంలో ఇల్లు కట్టించడంలో వారి పాత్ర అమోఘమని గుర్తు చేశారు దొరలకు జాగిరిదారులకు వ్యతిరేక పోరాటంలో కూలీ రేట్లు పెంచాలని వారు పోరాటాలు నిర్వహించారు వారి యొక్క కుటుంబం నేటికీ పార్టీ నిర్మాణంలో పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మోరపాక ఉగ్రయ్య వెంకటేశం, వెంకన్న, తూరాపాటి లక్ష్మయ్య, రాములు భార్య లింగంపల్లి ఎల్లమ్మ, కూతురు రేణుక, అల్లుడు అశోక్, రాములు, తమ్ముడులింగంపల్లి ఓంకార్, లింగంపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహం తొలగించొద్దు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ పక్కన తీన్ రాస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించాలనుకోవడం సరికాదని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి, దివంగత కాకా వెంకటస్వామి ఆర్థిక సహాయంతో మంత్రి శ్రీధర్ బాబు తోడ్పా టుతో మున్సి పల్ మాజీ చైర్మన్ స్వర్గీయ బడికెల రాజలింగం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. భారతజాతి గర్వించే అంబేద్కర్ విగ్ర హాన్ని తొలగించడమంటే అన్ని వర్గాల ప్రజలను, ముఖ్యంగా దళిత సమాజాన్ని అవమానించడమే అవుతుందదన్నారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. రామగుండం రాజీవ్ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి మరో చోట ఏర్పాటు చేసే ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు. ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా అధికారులు వ్యవహరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ రాష్ట్ర సంఘ నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, రాస భూమయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్ ,సామర్ల వేణుగోపాల్, సిరికొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

# సెంటు భూమి ఇవ్వని బీజేపీ దొంగ నాటకాలు ఆడుతుంది

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఎటువంటి పరిస్థితుల్లోనూ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు నష్టం కలిగించే ప్రయత్నం చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోరని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ స్పష్టం చేశారు.ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పక్కన ఉన్న సర్వే నెంబర్ 25లో గల 400 ఎకరాల భూమిని సీఎం రేవంత్ రెడ్డి కోర్టులో పోరాటం చేసి సాధించారని ఆయన తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, న్యాయపరమైన మార్గంలోనే భూమిని రాబట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. ఈ భూమిని అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్ ఈ భూములను వేలం వేసి ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించాలని చూశారని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ గుర్తు చేశారు. అందువల్లే ఈ భూమి ఇప్పటికి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, విద్యార్థులకు నష్టం కలగకుండా రేవంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. 1970లలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హెచ్.సి.యు కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు. కానీ ఇప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు విద్యార్థుల భావోద్వేగాలను రెచ్చగొట్టి తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని ఆయన మండిపడ్డారు.బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ఈ విషయాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఆరోపించారు. విద్యార్థులను సెంటిమెంట్‌తో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రభుత్వంపై నెగటివ్ ప్రచారం చేయడమే వారి లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు బ్యాక్‌గ్రౌండ్‌లో జేసీబీలు,వన్యప్రాణులు ఉన్నట్లు సోషల్ మీడియాలో కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు. ప్రతీ విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే కుట్ర బీజేపీ, బీఆర్ఎస్ కలసికట్టుగా చేస్తున్నాయని ఆరోపించారు.రాష్ట్ర అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. అభివృద్ధి చెందే రాష్ట్రంలో భూములు ఆదాయ వనరుగా మారాలని ప్రభుత్వం భావిస్తోందని, విద్యార్థులకు ఏమాత్రం నష్టం కలగకుండా ప్రభుత్వ విధానాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# మట్టిలో మెరిసినమాణిక్యంకృత్తిక

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సిద్దాల లావణ్య, బీరప్పల కుమార్తె కృత్తిక గ్రూప్-1 పరీక్షలో ఐదవ ర్యాంకు సాధించి తన ప్రతిభను నిరూపించుకుంది.ఆమె విజయాన్ని గౌరవిస్తూ మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, " లిమట్టిలో మెరిసిన మాణిక్యం లాంటి కృత్తిక, కష్టానికి లభించే ఫలితానికి ప్రతీక. ఆమె భవిష్యత్తులో ఉన్నతమైన పదవిని చేపట్టబోతుండటం గర్వకారణం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొని కృత్తికను అభినందించారు.




# శ్రీరామనవమి తిరుకల్యాణం కి బియ్యం వితరణ.

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఎయిడ్ ఇండియా ఫౌండేషన్(యు.ఎస్.ఏ) వారి సహకారం తో భద్రాద్రి దేవస్థానం కి అందజేత.ఏప్రిల్6 వ తేదీన దక్షిణ అయోధ్య భద్రాచలం లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి తిరు కళ్యాణమునకు విచ్చేస్తున్న భక్తులకు అన్నదాన నిమిత్తం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని ఎయిడ్ ఇండియా ఫౌండేషన్ వారు 20 బస్తాలు బియ్యం(5 కింటాళ్ల )ని భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ల్. రమాదేవి కి జేడీ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఇవో మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్ కి, అమెరికా లో ఉన్నా కూడా భద్రాచలం దేవస్థానం కి బియ్యం అందించిన ఎయిడ్ ఇండియా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు, జేడీ ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, భద్రాచలం పేరు ని నలు దిక్కు లా చాటుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి, సునీత, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, తదితరులు పాల్గొన్నారు.

# ఊర్కొండపేటలో మహిళపై దుర్మార్గానికి పాల్పడిన నిందితులకు ఉరిశిక్ష పడాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



నాగర్ కర్నూల్ జిల్లాలోని ఊర్కొ%శీ%డపేటలో మహిళపై దుర్మార్గానికి పాల్పడిన నిందితులకు ఉరిశిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని అంజనీమాత సేవాసమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునీతబాయి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఊర్కొ%శీ%డ పేటలో మహిళపై జరిగిన అఘాయిత్యం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని వారు అన్నారు. ఎంతో ప్రతిష్టకలిగిన దేవాలయాల దగ్గర మహిళలకు, చిన్నారులకు తగిన భద్రత కల్పించాలని అన్నారు. అక్కడ అఘాయిత్యానికి ఒడి గట్టి అత్యంత క్రూరంగా వ్యవహరించిన నరరూప రాక్షసులను కఠినంగా శిక్షించాలని డిమాండ చేశారు. వారికి ఈ జనారణ్యంలో బ్రతికే అవకాశం లేదని అన్నారు. భవిషత్తులో ఎక్కడా ఇంకెవ్వరూ బలి కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి కేసులను త్వరితగతిన విచారించి నిందితులకు ఉరిశిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మండికారి బాలాజీ, అంజనీమాత సేవాసమితి ప్రధాన కార్యదర్శి దాసపత్రి శకుంతల, కోశాధికారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# మాహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు భరోసా సబితాఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఎర్రమేకల.పద్మమ్మ నగరంలోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నరు, ఆర్థిక పరమైన ఇబ్బందుల దృష్ట్యా నేనున్నానంటూ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చొరవతీసుకుని రూ"2,00,000/- ఎల్ ఓ సి అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :- భవిష్యత్తులో కూడా ఏ అవసరం వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ధైర్యం చెప్పారు.. ధన్యవాదాలు తెలిపిన ఎల్ ఓ సి లబ్దిదారు పద్మమ్మ భర్త పర్వతాలు కార్యక్రమంలో మహేశ్వరం పార్టీ గ్రామ అధ్యక్షులు దుడ్డు క్రిష్ణ యాదవ్ మండల యూత్ ప్రెసిడెంట్ దయాలు శ్రీను మిద్దింటి సురేష్ తెల్జీరి.శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులపై ప్రధానిఫోటోనుముద్రించాలి.

భారతీయ జనత పార్టీ ఓబీసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి జంపాల రవి డిమాండ్... ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన రేషన్ కార్డుల మంజూరు కార్యక్రమంలో భాగంగా జారీ చేసే కార్డులపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫోటోను ముద్రించాలని భారత ఆహార భద్రత చట్టం ప్రకారం నిరుపేదలకు పదివేల కోట్లు సబ్సిడీ ఇచ్చి ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణీ చేస్తే అది రాష్ట్ర ప్రభుత్వం యొక్క గొప్ప అని చెప్పుకోవడం సిగ్గుచేటని సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అన్నట్లుగా ఉందని బిజెపి ఓబీసీ జిల్లా కార్యదర్శి జంపాల రవి విమర్శించారు.. గత అయిదు సంవత్సరాలనుండి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కార్యక్రమం కింద తెలంగాణాలోని మూడు కోట్ల యాభై లక్షల మందికి ప్రతి నెల ఆరు కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. కాబట్టి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి ఫోటో సంభంధిత శాఖ మంత్రి ఫోటోతో పాటు ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి ఫోటో కూడా ముద్రించాలని జంపాల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిలో తొంబై శాతం నిధులు కేంద్రానివేనని అభివృద్ధి పనులు జరిగిన చోట కేంద్ర ప్రభుత్వం వాటాను రాష్ట్ర ప్రభుత్వం వాటాను సూచించే బోర్డులను ఏర్పాటు చేసి పారదర్శకమైన పాలనను అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణను చిన్న చూపు చూస్తుందని అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని గ్రామాల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తుంటే అవి రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని ఎమ్మెల్యేలు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణం జరిగిన ప్రతి చోట ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే ప్రతి చోట ముఖ్యమంత్రి ఫోటోతో పాటు ప్రధానమంత్రి ఫోటోను ఉంచాలని అన్నారు.

# ఎల్ఓసి అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 1:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని కట్టెల నాగమణి అనారోగ్యం బాగాలేక శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి మరియు శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త సాకారంతో ఆమె చేతుల మీదుగా ప్రభుత్వం నుంచి వచ్చిన లక్ష రూపాయల విలువ చేసి ఎల్ఓసి ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ కట్టెల చంద్రం, కట్టెల శంకు,కట్టెల లావణ్య,కట్టెల శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల కోట చారిత్రక కట్టడాలను రక్షించి, భవిష్యత్ తరాలకు అందించాలి...

గద్వాల ఘనకీర్తిని నేడు కబ్జాలతో కొందరు అప్రతిష్టపాలు చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన గద్వాల మున్సిపల్ కమిషనర్ ని సస్పెండ్ చేయాలి.
గద్వాల జిల్లా ప్రతినిధి 1ఏప్రిల్ (ప్రజా గొంతుక):




గద్వాల జిల్లాలో మాజీ మున్సిపాల్ చైర్మన్ యొక్క కట్టడాలు, ఆస్తుల పై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ గద్వాల చారిత్రక కట్టడాలను కోట బావులను స్థలాలను కబ్జాలకు, ఆక్రమణలకు గురి కాకుండా రక్షించాలని, కొత్తబావిని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గద్వాల జిల్లా సమితి డిమాండ్ చేసింది.గద్వాల చారిత్రిక కట్టడాలు స్థలాలు బావులు కబ్జాలకు గురవుతుంటే నిర్లక్ష్యంగా వ్యవహరించిన మున్సిపాలిటీ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు డిమాండ్ చేశారు.మంగళవారం నాడు ఉదయంసిపిఐజిల్లాకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ కబ్జాలకు పాల్పడుతూ...ప్రభుత్వ స్థలాలను బావులను కొల్లగొడుతున్న మాజీ మున్సిపాల్ చైర్మన్ వేణుగోపాల్ పై సమగ్ర విచారణ దర్యాప్తు చేసి నిజమని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ని కోరారు.ఎవరైనా ఫేక్ డాక్యుమెంట్స్ తో కొత్త బావి ఇతర స్థలాల విషయంలో తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తే ఉపేక్షించాల్సిన అవసరం లేదని అన్నారు.రాజులు నిర్మించిన కోట, చారిత్రిక కట్టడాలతో మంచి పేరు గద్వాలకు వచ్చిందని వాటి రక్షణకు పునర్నిర్మాణం కొరకు పురావస్తు శాఖ, ప్రభుత్వం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. భవిషత్ లో ఎలాంటి సంఘటనలు జరిగిన అధికారులకు నాయకులకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ యస్ ఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి డి.రాము, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎల్కూర్ రంగన్న, సిపిఐ మండల నాయకులు ఖాసీం, ఎ ఐ వైఫ్ జిల్లా అధ్యక్షులు బి పరమేష్, నాయకులు వెంకటన్న, గంగాధర్, కృష్ణ, కిరణ్ కుమార్లు తదితులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును పెంచడం పై కృతజ్ఞత తెలిపిన మధిర మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచింది.ఏప్రిల్ 14 వరకు గడువు పెంచిన తెలంగాణ సర్కార్ అప్పటి వరకు ఆన్లైన్ చేసుకోవచ్చని చెప్పడం తో దరఖాస్తు దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.దీంతో పాటుగా రేషన్‌కార్డు ఉన్నవారికి ఆదాయ ధృవీకరణపత్రం అవసరం లేదని ప్రభుత్వం తెలిపింది.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచడం పై మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు

# అరెస్ట్ అయిన ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులను విడుదల చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



చెన్నారావుపేట మండలం పాపయ్య పేట , గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్నం చేయడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులను అప్పజెప్పడం సరైన పద్ధతి కాదని భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలను గాడిన పడేసే విధంగా ఉందని తప్పుడు ఆలోచన పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరంగా ఉందని అన్నారు జెసిబి లతో భూములను మొత్తం చదును చేస్తూ అడ్డు వచ్చినా యూనివర్సిటీ విద్యార్థులపై అక్రమాల కేసులు పెట్టి దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు అలాగే ఈరోజు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు జన్ను రమేష్ , కుక్కల సతీష్ ఈరోజు పోలీసు అధికారులు తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేయడం ప్రజా ఉద్యమాలు చేసే నాయకులపై కేసులు పెట్టడం , ప్రశ్నించే గొంతుకులను అణిచివేయడం అరెస్టు అయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బదాసి అశోక్ , జనార్దన్ రెడ్డి , బిల్లా భూపాల్ రెడ్డి , యాకయ్య , మొర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# అయిజ పట్టణ కేంద్రంలో బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో...

జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ...
గద్వాల జిల్లా ప్రతినిధి 1ఏప్రిల్ (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లాఅయిజ పట్టణం కేంద్రంలో బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం లోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా లభించే సన్న బియ్యం, ?10000 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సరఫరా చేస్తున్నవి. రైతుల వద్దనుండి సేకరించే బియ్యానికి, బియ్యం సంచులకి, సంచులను కుట్టే తాడుకి, రవాణా కి, కూలీలకీ కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుంది, ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీ తో సహా కేంద్రమే భరిస్తుంది అన్నారు.పేదలకు ఇచ్చే సన్నబియ్యానికి అయ్యే ఖర్చులో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ?10 మాత్రమే చెల్లిస్తుంది, మిగితా ?40 కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని దాచి ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారు.రేషన్ కార్డు లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటో పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి, గద్వాల అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థి శివా రెడ్డి,మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నరసింహులు, రాజశేఖర్, వెంకటేష్, బెల్లం నర్సింలు లు తదితరులు ఉన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతికి నిరసన...

జిల్లా కేంద్రంలో శాంతియుతంగా నిరశన ర్యాలీ, గద్వాల జిల్లా ప్రతినిధి 1ఏప్రిల్ (ప్రజా గొంతుక):







గద్వాల జిల్లా కేంద్రంలో క్రైస్తవ సంఘాలు పాస్టర్ ప్రవీణ్ అభిమానులు వేలాదిగా తరలివచ్చి శాంతియుతంగా భారీ నిరసన ర్యాలీనితో పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిజనిజాలు నిగ్గుతేల్చి దోషులను ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకొని శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో మరోసారి జరగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో క్రైస్తవులు పాస్టర్ ప్రవీణ్ మృతిపట్ల ఆయన చేసిన బైబిల్ వాక్యం..రూపంలో మతాలతో సంబంధం లేకుండా మానిషిని మనిషిగా గౌరవించాలని ఆయన ఆధ్యాత్మిక సేవలనుకొనియాడుతూ పాటల రూపంలో బైబిల్ నుండి వాక్యం.. రూపంలో నినాదాలతో పాస్టర్ ప్రవీణ్ పగిడాల మృతి పట్ల క్రైస్తవులు తమ మదిలో స్మరించుకుని ఐదు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.టీచర్ ఆర్.మోహన్,హనుమంతు,ఉదయ్ కిరణ్టీచర్, ఇమాన్యుల్,మాజీ ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్,చిన్న పాడు దండోరాఆంజనేయులు,ఎమ్మార్పీఎస్ అశోక్,గంజిపేట పాల్, జంషెడ్ ఆనంద్, జంషెడ్ ప్రవీణ్, జంషేడు నరసింహ,తిమోజి, మోషే,దేవరాజ్, హనుమన్న, అంజి, జీవరత్నం,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు ముస్తాబైతున్న దేవాలయం

రాములోడి పండుగకి ముస్తాబైతున్న దేవాలయాలు పెద్దపులి నాగారం గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో... శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.... ఈనెల అనగా ఏప్రిల్ 6 ఆదివారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుక బ్రహ్మాండంగా నిర్వహించడం జరుగుతుంది కాబట్టి.. గ్రామ పెద్దల సమక్షంలో ఈరోజు పెద్దలు అందరు కలిసి చర్చించుకోవడం జరిగింది అనంతరం దేవాలయానికి కలర్లు వేయించడం, లైట్స్ వేయించడం, పనులు వేగవంతం చేయడం జరిగింది ఈ ఒక కార్యక్రమంలో... మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కవలి.దశరథ, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ, కుండే వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, ఈదుల రాఘవేందర్ రెడ్డి, ఆయిల యాదయ్య గౌడ్,సాయి భద్రం, బండారి లింగం, ఉప సర్పంచ్ పల్నాటి యాదయ్య, అవుసుల వెంకటేష్, గణపురం మహేందర్ మాజీ వార్డు సభ్యులు, గాజులపల్లి నరసింహ మాజీ వార్డు సభ్యులు, బూర్గుల రాజు మాజీ వార్డు సభ్యులు, యాదగిరి నరసింహ, కుండే కుమార్, కుండే. రాజు, బండారి శేఖర్, బొమ్మ దేవేందర్, మల్లెల శరత్ రెడ్డి, ఆయిలా మహిపాల్ గౌడ్, కుండే సత్తయ్య, యాదగిరి నరసింహ, నత్తి రాఘవేందర్,

ఇట్లు
దేవాదాయ శాఖ అధ్యక్షులు
అమీర్పేట యాదగిరి

# దేవలమ్మ నాగవరం ఆరెగూడెం కాట్రేవ్ గ్రామాలలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీల తో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడిచింది.ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చనందున చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేవలమ్మ నాగవరం ఆరెగూడెం కాట్రేవు నేలపట్ల, మరియు రెడ్డి బావి గ్రామాలలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించడం జరిగింది. ఈ దరఖాస్తు లను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డీఓ మరియు జిల్లా కలెక్టర్ కి అందించడం జరుగుతుంది. ఈ పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది చౌటుప్పల్ మండలం అధ్యక్షులు కైరం కొండ అశోక్ అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ ఉడుగు యాదయ్య కంది లక్ష్మారెడ్డి మునగల తిరుపతిరెడ్డి మునగాల చినుకని మల్లేష్ యాదవ్ మహిపాల్ రెడ్డి శాగా చంద్రశేఖర్ రెడ్డి మునగాల రాజశేఖర్ రెడ్డి కట్ట కృష్ణ దిండు భాస్కర్ నూనె మాధవి సహదేవ్ రేవల్లి స్వప్న సత్యనారాయణ మునగాల జనార్దన్ రెడ్డి నిమ్మల సత్యనారాయణ మహేష్ బద్దం కృష్ణ అనంతుల ఐలయ్య గంగనబోయిన ఐలయ్య వికార సుధాకర్ రెడ్డి బొంగు వెంకటేశం గౌడ్ మలిగ వెంకటేశం పందుల శరత్ పి శ్రీనివాస్ చారి సిలువేరు రమేష్ పాక రఘు పందుల భరత్ పందుల వెంకటేశం దెందేఅడవయ్య సుంకంటి ఆదిరెడ్డి గోధుమగడ్డ నరేందర్ రెడ్డి బచ్చా ఐలయ్య కడగంచి శ్రీశైలం మల్లయ్య మహేష్ అంజయ్య శ్రీనివాసులు బొడుపలి మల్లేష్ గట్టు పవన్ పిన్నింటి చంద్ర శేఖరెడ్డి జూపల్లి మల్లేష్ పులిగిల్ల లక్ష్మణ్ బాబు చారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండ

కోమ్ము యల్లమ్మ రేషన్ దుకాణం నందు సన్న బియ్యం పంపిణీ డిసిసి ఓబీసీ చైర్మన్ శెట్టి రామచంద్రరావు
ప్రజా గొంతుక, న్యూస్ హుజూర్ నగర్








సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన డిసిసి ఓబీసీ సూర్యాపేట జిల్లా చైర్మన్ శెట్టి రామచంద్ర రావు.మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామంలో కొమ్ము యల్లమ్మ రేషన్ దుకాణం నందు సన్నబియ్యం పంపిణీ శెట్టి రామచంద్రరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది రోజున సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో లాంచనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు అని ,ఆహార భద్రత కార్డులు కలిగిన పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం ఇస్తామని రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీ ఏళ్ల తరబడి చెబుతు వచ్చాయి కానీ కాంగ్రెస్ పార్టీ తోనే ఈ పథకం సాధ్యమైనది అని అన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోను కీలక హామీగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి మాట నిలబెట్టుకుంది అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 80% శాతం పేదలకు లబ్ధి చేకూరుతుందని,ఇది చాలా సంతోషకరమైన విషయం అని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విప్పకుంట్ల సుధాకర్ రెడ్డి,సాదం సత్యనారాయణ,అరమాసు శ్రీనివాసరావు,పసుపులేటి హనుమంతరావు,భూతం సత్యనారాయణ,రంగా లక్ష్మీనారాయణ,ముత్తినేని రమేష్,సీతారామయ్య, కృష్ణ, సతీష్,వెంకటేశ్వర్లు, నార్ల ఆదినారాయణ, గోవిందరాజు,లక్ష్మణరావు గ్రామపెద్దలు,కాంగ్రెస్ నాయకులు, మహిళలు,రేషన్ కార్డుదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీ నాయకుల అరెస్టు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 1:




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా గత నాలుగు రోజులుగా ఢిల్లీ లో ఉన్న పలు పార్టీల నేతలు ఓబీసీ సంఘాల నాయకులను కూడా కలిసి ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్ ఇద్దరినీ అరెస్ట్ చేసి డిల్లీ కి 50 కిలోమిటర్లదూరంలోవున్నా కరెలా పోలీసుస్టేషన్ లో వుంచిన డిల్లీ పోలీసులు.ఈ కార్యక్రమంలో ఓబిసి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, బిసి ఆజాది ఫెడరేషన్ ఫౌండర్ జక్కని సంజయ్, అంబేద్కర్ ఆజాది సంఘం అధ్యక్షులు కొంగర నరహరి , రజక పోరాట సమితి అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే,బండారి గంగాధర్ ,విశ్వపతి ,ఓ బి సి కిరణ్ ,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు వారి యొక్క అరెస్టులను హిందూ బిసి మహాసభ తీవ్రంగా ఖండిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ,దేశ బీసీ లందరూ మరియు అన్ని బీసీ సంఘాలు కూడా ఈ అరెస్టులను ఖండిస్తూ తమ తమ ప్రాంతాలలో వారికి మద్దతుగా రిలే నిరాహార దీక్షలు అదేవిధంగా నిరసనలు తెలపండి.




# జంతర్ మంతర్ ఢిల్లీలో బీసీల మహా ధర్నా

మంత్రి, టిపిసిసితో కలిసి ఢిల్లీ బయలుదేరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
రాజేంద్రనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 01,ప్రజా గొంతుక

పార్లమెంట్ లో బిసి బిల్లు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి బీసీల రిజర్వేషన్లు పెంచే విధంగా కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం (నేడు) జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమానికి మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, శ్రీహరి, ఇతర బిసి ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఢిల్లీ బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమంలో బీసీలందరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్య, ఉద్యోగ, స్థానిక రంగాలలో బీసిలకు 42% రిజర్వేషన్లు తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో ఆమోదించి 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో, రాజకీయ రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమంలో రాష్ట్రం నుంచి అన్ని బీసీ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హెల్పింగ్ హ్యాండ్స్ ఫెస్టివల్ కల్చర్ ఈవెంట్

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా జానపద నృత్యాలు ప్రదర్శన
ప్రజాగొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:



మండలంలోని చీటూరు గ్రామంలో తెలంగాణ కళారూపాల వైభవాన్ని ముందు తరాలకు అందిచాలనే ఉద్దేశంతో (150 మంది) మహిళలతో బోనాలు కోలాటం,డప్పుల నృత్యాలు,ఒగ్గుడోళ్ల విన్యాసాలు,చిందు యక్షగానాలు,చెక్క భజనలు,చిరుతల రామాయణం కార్యక్రమాలు హెల్పింగ్ హ్యాండ్స్ ఈవెంట్స్ నిర్వాహకులు–మహేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది.తెలంగాణ జానపదాలు,చిందు యక్షగానం,ఒగ్గుడోళు ,,డప్పులు నృత్యాలు వంటి సంప్రదాయ కళల మీద సెమినార్,అవగాహన సదస్సు ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని సలహాలు,సూచనలను ప్రముఖులు అందించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో హెల్పింగ్ హ్యాండ్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో (150 మంది కళాకారులతో) ప్రదర్శనలు మరియు సెమినార్ కార్యక్రమం విజయవంతం అయ్యింది.ముఖ్య అతిథులుగా పద్మశ్రీ గడ్డం సమ్మయ్య,ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ పురస్కార అవార్డు గ్రహీత అందె భాస్కర్,ప్రముఖ వైద్యులు డాక్టర్ మాచర్ల బిక్షపతి మరియు డాక్టర్ సుగుణాకర్ రాజు ,ప్రఖ్యాత జానపద గాయకులు గజవెల్లి ప్రతాప్ మరియు కవులు కళాకారులు గ్రామ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం గడువు పెంచినందుకు.... ధన్యవాదాలు చిక్కిరి.శ్రీకాంత్

రాజీవ్ యువ వికాసం గడువు తేదీ 14వ తేదీ వరకు పెంచినందుకు... రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన శ్రీకాంత్
తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచింది.ఏప్రిల్ 14 వరకు గడువు పెంచిన తెలంగాణ సర్కార్ అప్పటి వరకు ఆన్లైన్ చేసుకోవచ్చని చెప్పడం తో దరఖాస్తు దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.దీంతో పాటుగారేషన్‌కార్డు ఉంటే ఆదాయ ధృవీకరణపత్రం అవసరం లేదని ప్రభుత్వం తెలిపింది.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, పాన్ కార్డ్, బ్యాంకు ఖాతా బుక్ నెంబర్, పాస్ ఫోటో, ఫోన్ నెంబర్, మరియు కులం సర్టిఫికెట్, 10 సంవత్సరాల లోపు ఏది ఉన్నా కూడా చెల్లుబాటు అవుతుంది అలాగే. కుటుంబంలో రేషన్ కార్డు ఉంటే ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది ఈ యొక్క గడువు తేదీని పెంచినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ.... మీ చిక్కిరి శ్రీకాంత్

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం :జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది ఏప్రిల్ 01 (ప్రజాగొంతుక) :




దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం నల్లగండ్ల లోని రేషన్ దుకాణంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ పేదలకు పంపిణీ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం .రేవంత్ రెడ్డి మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని అన్నారు.రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని.రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు.నేడు ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని. ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ.2,800 కోట్ల కేటాయించిందని తెలిపారు..రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం, ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కిరణ్,కుమార్,ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో పేదలకు సన్న బియ్యం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 01 (ప్రజాగొంతుక):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ, జయప్రకాష్ నారాయణ నగర్, కాలనీలలో రేషన్ దుకాణలలో స్థానిక నాయకులతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి పేదలకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉగాది పర్వదినాన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ విషయమని,దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం,ఈ పథకం ద్వారా తెలంగాణలో నిరుపేదలందరికీ లబ్ది చేకూరుతుందని, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని ఈ రోజు మియాపూర్ డివిజన్లోని రేషన్ దుకాణలలో స్థానిక నాయకులతో కలసి ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని,రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు. నేడు ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య గౌడ్,తిమ్మరాజు, శ్రీను, వెంకటేష్ గౌడ్, నరేష్ నాయక్, జ్యోతి, రాణి, వెంకటేష్, రాజు గౌడ్, విజయ్, శ్రీనివాస్, తిరుపతి, రాజేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.






# ప్రశ్నించే గొంతులు పాలకుల అణిచివేత

హైదరాబాద్ ఏప్రిల్ 1 ప్రజా గొంతుక డెస్క్

ప్రశ్నించే గొంతులు పాలకుల అణచివేత గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6 హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కార్యక్రమం కలదు ఈ కార్యక్రమానికి ప్రజాస్వామ్యవాదులు మేధావులు విద్యార్థులు ఉద్యమకారులు హాజరుకావాలని గద్దర్ అన్న వారసులు పిలుపునిచ్చారు 1997 ఏప్రిల్ 6 రోజున. గద్దర్ పై కాల్పులు జరిగిన రోజు కాబట్టి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గద్దర్ అభిమానులు వివిధ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు



# ఎలిగేడు పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎలిగేడు నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని మంగళవారం పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ సందర్శించారు నూతన పోలీస్ స్టేషన్ భవనంలో స్ట్రాంగ్ రూము రికార్డు రూము గార్డు రూమును పరిశీలించారు పోలీస్ స్టేషన్ లో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు డిసిపి వెంట పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ లతో సిబ్బంది ఉన్నారు



# శిల్పారామంలో ముగిసిన ఉగాది ఉత్సవాలు

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 01 (ప్రజాగొంతుక):

మాదాపూర్ శిల్పారామంలో ఉగాది వసంతోత్సవాలు ముగింపు ఉత్సవాల సందర్భంగా మంగళవారం కూచిపూడి, కథక్ నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీ నాట్యవేద కళాక్షేత్రం పరంజ్యోతి గారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన లో శ్రీ విఘ్న రాజాం భజే, అయిగిరినందిని, మూషిక వాహన, గోవర్ధన గిరిధారి, వెడెలెరా వయ్యారాలు,అదిగో అల్లదిగో, జతిస్వరం, రామచంద్రయ్య , శివాష్టకం అంశాలను శివాని నిహారిక, హరిణి, అభిరాం, నైనా, చిన్మయి, ఆశ్రిత, సహస్ర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శ్రీవల్లి రావు గారి శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో గణేశా వందన, గురు వందన, శివ వందన, తుమ్మేటి, తరణ అంశాలను శివరాజ్, అక్షిత, రేఖ, హాసిని, శ్రీవల్లి, యుతిక తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

# ఏప్రిల్ 12వ తారీఖున జరిగే అంబేద్కర్ ఆలోచన పండుగ ను...

ర్యాలీ సభను విజయవంతం చేయండి, గద్వాల జిల్లా ప్రతినిధి 1ఏప్రిల్ (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని డాక్టర్ బీర్ అంబెద్కర్ విగ్రహం దగ్గర సాయంత్రం కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది.అంబెద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి స్మిరించుకోవడం జరిగింది.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో 12 వ తారీఖున ఉదయం 10 గంటలకు గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే అంబేద్కర్ ఆలోచన పండుగ ర్యాలీ, సభను విజయవంతం చేయాలని అయిజ మండల కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి అంబేద్కర్ ఆలోచన విధానం ఆశయాలను తెలుసుకోవడానికి రావాలని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలిరావాలని నాయకులు అన్నారు.మల్దకల్ గ్రామ అధ్యక్షుడు బంటు ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్,జిల్లా యువ నాయకులు బల్గేర ప్రతాప్,, గట్టు మండల అధ్యక్షుడు బల్గేర మోజేష్, గోవిందు అమ్రేష్ ఆశీర్వాదం లు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం గడువు పెంచినందుకు.... ధన్యవాదాలు రాజేశ్వర్ (రాజు)

రాజీవ్ యువ వికాసం గడువు తేదీ 14వ తేదీ వరకు పెంచినందుకు... రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన రాజేశ్వర్ (రాజు) రాజేశ్వర్ రాజు కొండారెడ్డిపల్లి కారోబార్ ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం చిక్కిరిశ్రీకాంత్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచింది.ఏప్రిల్ 14 వరకు గడువు పెంచిన తెలంగాణ సర్కార్ అప్పటి వరకు ఆన్లైన్ చేసుకోవచ్చుని చెప్పడం తో దరఖాస్తు దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.దీంతో పాటుగా రేషన్‌కార్డు ఉంటే ఆదాయ ధృవీకరణపత్రం అవసరం లేదని ప్రభుత్వం తెలిపింది.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేసిన రాజేశ్వర్ (రాజు) కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, పాన్ కార్డ్, బ్యాంకు ఖాతా బుక్ నెంబర్, పాస్ ఫోటో, ఫోన్ నెంబర్, మరియు కులం సర్టిఫికెట్, 10 సంవత్సరాల లోపు ఏది ఉన్నా కూడా చెల్లుబాటు అవుతుంది అలాగే. కుటుంబంలో రేషన్ కార్డు ఉంటే ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది ఈ యొక్క గడువు తేదీని పెంచినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ.... రాజేశ్వర్ (రాజు) కరోబార్



# శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం : బిజెపి శ్రేణులు

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 01 (ప్రజాగొంతుక):



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించేందుకు పాటుపడుతున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను అడ్డుకోవడం,యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకించడం కోసం బయలుదేరిన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు, బీజేవైయం నాయకులు,ప్రజా ప్రతినిధులకు సంఘీభావం తెలిపేందుకు ప్రయత్నించిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని ప్రభుత్వం గోపనపల్లిలో వారి నివాసాల్లో ప్రభుత్వం హౌస్ అరెస్టు దురదృష్టకరమైన చర్య. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400 ఎకరాల భూముల అమ్మకం ప్రయత్నాలను అడ్డుకున్న విద్యార్థులను ఉగాది పండగ రోజున అక్రమంగా నిర్బంధించడం కాంగ్రెస్ అరాచక పాలనకు అద్దం పడుతున్నది. ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం బట్టబయలైంది. అరెస్టు చేసిన యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం చేస్తున్నది.వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి.గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగి ఒక కాంక్రీట్ జంగిల్‌గా మారింది.భారత దేశంలోని ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి.పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే.ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేయాలని అడుగుతున్నారు.2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది తెలిపారు.కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది.ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది తెలిపారు.రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు.ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు. 45000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.అడ్డమొచ్చిన విద్యార్థులను, ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది.ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాల్సిన అవసరం లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల పైన చేస్తున్న రాజకీయం వలన ఇబ్బందులు పడుతున్న పిల్లలు ,పర్యావరణం, వన్యప్రాణుల రోదనలు మీకు వినిపించడం లేదా. విద్యార్థులకు మా పార్టీ తరపున భరోసా ఇచ్చాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, వరప్రసాద్, మారం వెంకట్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ , సీనియర్ నాయకులు సురేష్ మల్లేష్, మహేష్, అభిషేక్, సాయి మురళి, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# తెలంగాణవిద్యుత్,ఉద్యోగులసంస్థ ఆధ్వర్యంలో వారిసహకారంతో...

(16)చెంచుకుటుంబాలకు ఆర్థిక సహాయం.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

తెలంగాణవిద్యుత్,ఉద్యోగులసంస్థఆధ్వర్యంలోవిద్యుత్ ఉద్యోగులు కళ్లెం.శ్రీనివాస్,రెడ్డిహైదరాబాద్ వారి బృందం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాఅమ్రాబాద్,మండలం,కోళ్లంచెంచుపేటగ్రామంలోనివసిస్తున్నటువంటి(16)చెంచుకుటుంబాలకు రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులుమరియుగద్వాలసోషల్,రెస్పాన్సిబిలిటీటీంసభ్యులుసామాజికబాధ్యతగాభావించి, వారిచేతులమీదుగా(ఒక్కొక్కరికి)ఒక్కొక్కచెంచుకుటుంబానికిరూ4200–విలువగలవంటపాత్రలు(స్టీల్,బిందెలు,ప్లేట్స్,వాటర్జగ్గులు,ప్లాస్టిక్,బక్కెట్లు,వాటర్,గ్లాసులు,వంటచేసుకునేభోగణేలు)మొదలగువంటసరుకులు,బట్టలుతదితరవస్తువులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళ్ళెం శ్రీనివాసరెడ్డి,భాస్కర్,సలీం,అశోక్,సర్వేశ్వర్,రాజశేఖర్,కుసుమకుమారివిజయతదితరవిద్యుత్ ఉద్యోగులుపాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం

ఏప్రిల్ 3 న అధికారికంగా 98వ వర్ధంతి వేడుకలు నిర్వహించనున్న ప్రభుత్వం కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశంప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ(ఏప్రిల్ 01):



దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేద్దామని కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతిని ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలోని,మండలాల్లోని, గ్రామంలలోని ప్రజలు సహకరించాలని కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం పిలుపునిచ్చారు.దొ డ్డి కొమురయ్య భూమి కోసం,భుక్తి కోసం,ప్రజాస్వామ్య విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించిన ధీరుడు అన్నారు.20 ఏళ్ల యువకుడిగా ఉన్నప్పుడే భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో ముందుండి పోరాడి,తెలంగాణ రైతాంగ సాయద పోరాటానికి తొలి అమర వీరుడిగా నిలిచారన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో చిర స్థాయిగా నిలుస్తుందన్నారు.వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య విమానాశ్రయంగా నామకరణం చేయాలని,జనగామ జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య స్మారక భవనం కట్టించాలని,హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద దొడ్డి కొమురయ్య విగ్రహం పెట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి (ప్రజా గొంతుక న్యూస్) , 01 ఏప్రిల్ 2025.




నర్సంపేట మండలం సర్వాపుర గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన (రేషన్ బియ్యం ) సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం – ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు అధ్యక్షుడు పొన్నం నర్సింహారెడ్డి,5వ వార్డు అధ్యక్షురాలు ధోని కీర్తన, వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, 5వ వార్డు ప్రధాన కార్యదర్శి ఈదుల శ్రీను,5వ వార్డు ప్రచార కార్యదర్శి ధోని చేరాలు గారు , 5వ యువ అధ్యక్షుడు ఎడ్ల మధుకర్, 5వ సోషల్ మీడియా మరియు యూట్యూబర్ వరంగంటి విక్రమ్ సాయి, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు ఎర్రబెల్లి మల్లయ్య, పొన్న అనంత రెడ్డి, ఎర్రబెల్లి నర్సయ్య, బుద్దె లక్ష్మీనారాయణ ,బీరెల్లి సుధాకర్ రెడ్డి ,ఎడ్ల స్వామి , ఎర్రబెల్లి కుమార్ ,డీలర్ నరేందర్, కొయ్యేటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డు వారికి సన్న బియ్యం పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఏడవ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుపు రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ఉగాది పండుగ నాడు ప్రారంభించారు. అన్ని షాపుల ద్వారా ప్రతి రేషన్ కార్డు దారుడు కి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాము.ఈ అవకాశం నిరుపేదలకు వరం లాంటిది ధనవంతులు మాత్రమే సన్నబియ్యం తింటారు అనే పరిస్థితి నుండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం అందుకనే నిరుపేదలకు అందిస్తున్నందుకు ప్రజల ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చౌటుప్పల ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతు చౌటుప్పల్ మండల పరిధిలో ఉన్న తెలుపు రేషన్ కార్డులు 19171 ఉన్నాయి.వీరందరికీ సన్నబియ్యం లో రేషన్ షాపుల ద్వారా మంగళవారం నుండి అందజేయడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు ఈ సన్నబియ్యం పంపిణీ ప్రారంభం కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఎమ్మార్వో హరికృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకులు ఇంద్రసేనారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్ స్థానిక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కాసర్ల మంజుల కోయడ సైదులు గౌడ్ నాయకులు ఉప్పు భద్రయ్య పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చెన్నగొని అంజయ్య గౌడ్, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి బొంగు జంగయ్య గౌడ్ సందగళ్ల సతీష్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు కాసర్ల శ్రీనివాసరెడ్డి శ్రీనివాస్ గౌడ్ బక్క శ్రీనాథ్ ఎండి బాబా షరీఫ్ బుడిగే బాలకృష్ణ కొరగోని లింగస్వామి హస్తం గంగారాములు కొలను శ్రీనివాసరెడ్డి వర్గాల రవి గౌడ్ బద్దం పాల్ రెడ్డి కొండల్రెడ్డి గోపబోయిన మహేష్ పాశం శ్రీనివాస్ కుక్కల నరసింహ మాధగోని శేఖర్ గౌడ్, దోర్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ.ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. మధిర మండలం దెందుకూరు గ్రామంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత దరఖాస్తు దారులతో అదనపు కలెక్టర్ ఇంటారాక్ట్ అవుతూ, రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు పెంచిందని, అర్హులైన నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో దరఖాస్తు చేసుకొని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తు దారుని పేరు లేని పక్షంలో గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణిత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఎస్సి కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ సి యు భూములు

# హైదరాబాద్ కు ఊపిరితిత్తులు

వాటిని కాపాడుకోవలసిన భాధ్యత ప్రతి తెలంగాణ పౌరుడి పై ఉంది

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర హెచ్ సి యుభూముల వేలాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ హెచ్ సియు భూములు హైదరాబాద్ కు ఊపిరితిత్తుల వంటివి అని వాటిని కాపాడుకోవలసిన భాధ్యత కేవలం %ఎజఖ% విద్యార్థులదే కాదని, ప్రతి తెలంగాణ పౌరుడి భాధ్యత అన్నారు.ఆ భూములు ప్రభుత్వానివా, %ఎజఖ% వా అనేది సమస్య కాదని, అవి ఏ భూములు అయినప్పటికీ పరిశ్రమల కొరకు అప్పచెప్పడం అంటే హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం కోరలకు గురిచేయడమే అన్నారు. సుస్థిరాభివృద్ధి అనేది పర్యావరణ హితంగా ఉంటుంది కాని పర్యావరణ విద్వ%శీ%సానికి దారి తీయకూడదు అన్నారు.విద్యార్థుల అరెస్టులు, వారిపై లాఠీ ఛార్జ్ లను తీవ్రంగా ఖండిస్తున్నమ్మన్నారు. ప్రజా ప్రభుత్వాలు చేయకూడని పని ఇది అన్నారు.పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడవలసిన భాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్, కో కన్వీనర్ లు ఎల్ భద్రయ్య, రేపాక లింగయ్య, న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, టి పి టి ఎఫ్, డిటిఎఫ్ నాయకులు ఆర్ రామనర్సయ్య, పబ్బతి వెంకటేశ్వర్లు, పి వీరన్న, కె వేణు, సుభాని, సి హెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ యాకయ్య, సి హెచ్ వెంకటయ్య, పి రవికుమార్, కె యోగానంద్,సి హెచ్ సింహాద్రి,ఎం వెంకన్న, ఎం సైదులు, పి శ్రీనివాస్,జర్నలిస్ట్ వెంకట రెడ్డి,రాంబాబు, టి పి ఎఫ్ రమాదేవి, అబ్దుల్ కరీం, నారబోయిన వెంకట్ యాదవ్, కునుకుంట్ల సైదులు, పెద్దింటి అశోక్ రెడ్డి, జె నర్సింహా రావు, సీనియర్ న్యాయవాది తళ్లమల్ల హాసేన్, జె రమణ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీతో ప్రజలకు మేలు..

ఒక్కొక్కరికి 6 కిలోలు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

దామోదర్ రెడ్డి ప్రజలకు ఎలాగా అందుబాటులో ఉన్నారో మేము కూడా అలాగే ఉంటాం..

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ బియ్యం మాఫియా బంద్ అయిపోయిందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం పెన్ పహాడ్ మండలం అనాజిపురం గ్రామం,7వ వార్డు, 25వ వార్డు, 4వ వార్డులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు ప్రజలు సన్న బియ్యం దొడ్డు బియ్యానికి మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని అన్నారు. రెండు కోట్ల 81 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ద్వారా ఈరోజు సన్నబియ్యం అందుకుంటున్నారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డు లేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క పేదవారికి సన్న బియ్యం తినే అవకాశం వచ్చిందని అన్నారు. గతంలో పదివేల 640 కోట్ల రూపాయలు వెచ్చించి దొడ్డు బియ్యానికి ఖర్చు చేసేవారని తెలిపారు. దీని ద్వారా దళారుల వ్యవస్థ అంతమైపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు రైతు భరోసా,రైతు బీమా, రైతు బంధు లాంటి ఎన్నో కార్యక్రమాలను చేసిందని దానికంటే ఈ సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రజలకు



ఆనందాన్నిచ్చిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పేదవాళ్లకు ఇండ్లు ఇవ్వలేదని మన కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని తెలిపారు.రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన ప్రజల కోసమే పని చేస్తారని అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు మేము మీ ముందుకు వచ్చామని ప్రజలకు దామోదర్ రెడ్డి ఏ విధంగా అందుబాటులో ఉన్నారో ఇప్పుడు మేము కూడా మీకు అదే విధంగా అందుబాటులో ఉంటామని మీకు ఎటువంటి సమస్యలు వచ్చినా ప్రజా దర్బార్ లో చెప్పుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ మండలం ఎమ్మార్వో లాలు, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్, తూముల భుజంగరావు, కుంభం రాజేందర్ రేణుక, కోడి శివ యాదవ్, కోల నాగరాజు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సిరివెళ్ల శబరి, మకట్ లాలు, మధ్యబోయిన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రామ శాఖ అధ్యక్షులు మీదిమళపు దామోదర్ రెడ్డి, రేషన్ డీలర్ పర్వతపు రాంబ్రహ్మం, దైద రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



గద్వాల జిల్లా ప్రతినిధి 1ఏప్రిల్ (ప్రజా గొంతుక ): గద్వాల నియోజక వర్గ గౌడ సంఘం నాయకులు గౌడ బంధువులకు ఆత్మీయ ఆహ్వానం తేది 2 -4- 2025 బుధవారం రోజు ఉదయం 9:30..గంటలకు మన కుల దైవం బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సరితమ్మ తిరుపతయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ బివిఎస్ కేశవ, కావున గౌడ,సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని గౌడ సంఘం నాయకులు కోరుతూ... జిల్లా కేంద్రంలో స్థలం కృష్ణవేణి చౌకు దగ్గర.

## రసోల్ గ్రామంలో అఖండ హరినామ సప్త ప్రారంభం




ప్రజా గొంతుక న్యూస్సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాసోల్ గ్రామంలో గల శ్రీరామ,సీత, లక్ష్మణ సహేత హనుమాన్ మందిర ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా అఖండ హరినామ సప్త కార్యక్రమం నిర్వహిస్తున్నారు సప్త కార్యక్రమం తేదీ మార్చ్ 31 మార్చి న ప్రారంభం అయి ఏప్రిల్ 7 వ తేదీన ముగుస్తుంది అని గ్రామస్థులు తెలిపారు సప్త ముగింపు రోజున అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని గ్రామ భక్తులు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు





## కాకతీయ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల రజతోత్సవ వేడుకలు.

ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ పింగళి నరసింహరావు

ప్రజా గొంతుక/ మేడిపల్లి 1ఏప్రిల్ 2025కాకతీయ యూనివర్సిటీ వరంగల్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ 1997-1999 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల రజతోత్సవ ఆత్మీయ సమ్మేళనం స్థానిక లిపినో కేఫ్ రిసార్ట్ లో కనుల పండుగగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ పింగళి నరసింహ రావు విచ్చేశారు.ఈ కార్యక్రమంలో స్వర్గస్తులైన గురువులు కీర్తిశేషులు జనార్దన్ రావు భాస్కర్ రావు అదే విధంగా మా సహచర పూర్వ విద్యార్థి శ్రీనివాస్ గౌడ్ మొదలైన వారి గురించి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది . కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ కూడా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తరగతి స్నేహం ఎంత గొప్పదో 25 సంవత్సరాలు గడిచిన మనమందరం కలవడం తరగని స్నేహానికి నిదర్శనం. మేము ఇలా కలవడానికి మా స్నేహం ఎంత గొప్పదో... మేము ఈరోజు ఉన్నత స్థాయిలో ఉద్యోగ రాజకీయ న్యాయవాద వ్యాపారాలలో స్థిరపడడానికి ఎదగడానికి గురువులు నేర్పిన క్రమశిక్షణ అంకితభావం మాకెంతో దోహదపడినాయని గురుభక్తిని చాటుకోవడం జరిగింది..కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ పింగళి నరసింహారావు ఉపన్యసిస్తూ మీ బ్యాచ్ తో నాకెంతో అనుబంధం ఉందని నా కెరియర్ కూడా మీ బ్యాచ్ తోటి ప్రారంభమైందని అందుకని మీ పూర్వ విద్యార్థులందరూ కూడా 25 సంవత్సరాలు గడిచినా కూడా మీ అందరితో అపూర్వమైన అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ చాలా సంతోషంగా ఉందని తెలిపారు..పూర్వ విద్యార్థులందరూ కూడా ఇకనుండి ప్రతి సంవత్సరం కూడా మన స్నేహ బంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆత్మీయ సమ్మేళనం నిరంతరం నిర్వహించుకోవాలని వేదిక ద్వారా నిర్ణయం తీసుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ కూడా ఎంతో ఉత్సాహంగా సంతోషంగా ఉల్లాసంగా ఉపన్యాసాలు ఆటలు పాటలు డ్యాన్సులతో నిర్వహించడం జరిగింది..వచ్చే సంవత్సరం కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ కళామతల్లి సరస్వతి దేవి ఒడిలో నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నాము..నేను కూడా ఈ కార్యక్రమంలో ఒక విలేకరిగా పూర్వ విద్యార్థిగా పాల్గొని అదృష్టం రావడమే కాకుండా మా గురించి నేను రాసుకుని అవకాశం లభించడం చాలా సంతసంతోషిస్తున్నాను.




## కనకరాజును సన్మానించిన కురుమ యూత్ ఉపాధ్యక్షులు మ్యాకల రమేష్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రచయిత గాయకులు కేమిడి కనకరాజు (కె.కె.రాజు) గారికిగౌరవ డాక్టరేట్ రావడం పై హార్షం వ్యక్తంచేసి ఘనంగా సత్కరించిన మ్యాకల రమేష్ మండల కురుమ యూత్ ఉపాధ్యక్షులు, బండారి అశోక్ మండల కురుమ యూత్ ఉపాధ్యక్షులు కురుమ సంక్షేమ సంఘం చిన్నరామన్ చర్ల కమిటీ సభ్యులు కురుమ కులస్తులు పెద్దకురుమ బండ మల్లేశం,నక్క కనకయ్య మల్ల కర్ణాకర్ మరియు మంత్రి కరుణాకర్గుండ మల్లేశం గుండ సిద్దులులిశాలువా కప్పి కురుమ సంక్షేమ సంఘంఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మల్ల సిద్దులు, కర్రే పర్వతాలు, అచ్చిన సిద్ధి రాములు , మల్ల అయిలయ్య, కొత్త అయిలయ్య,గుండ వెంకటేష్ , సానిక భాస్కర్, కుండి సిద్దులు అచ్చిన మల్లేశం, సానిక ఎల్లయ్య గుండ రాజయ్య, మల్ల చంద్రయ్య ,గుండ నర్సింహులు, బాల మల్లయ్య , కర్రే బాలకృష్ణ,జెట్ట వెంకటయ్య ,గౌడయ్య ,అయిలయ్య , మల్లయ్య, సాయిలు, నర్సయ్య ,రవిందర్ తదితరులు పాల్గొన్నారు .అభినందనలు తెలిపారు. చిన్నరామన్ చర్ల గ్రామం బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కు చెందిన రచయిత గాయకులు కేమిడి కనకరాజు (కె.కె.రాజు) కీ తమిళనాడు రాష్ట్రం పాండిశ్చరి లో జరిగిన యునైటెడ్ నేషన్-ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ జర్మనీ వారు కళారంగంలో అందిస్తున్న సేవకులకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ చిన్న వయసులోరావడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు శాలువాతో ఘనంగా సన్మానించారు , వారు అభినందనలు తెలియజేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని మరింత ముందుకు కళా రంగంలో రచనల ద్వారా పాటల ద్వారా చిత్రీకరణలో అధ్భుతమైన పాత్ర పోషించాలని కోనియాడారు



## పల్లెల్లో సన్నబియ్యం సంబరాలు..

బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంతెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం బచ్చన్నపేట మండలం బండ నాగారం గ్రామంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు హరీష్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణ కోసం రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అది మంచి నిర్ణయమని ప్రజల నుండి మంచి ఆదరణ ఉందని అన్నారు ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు,జిల్లా సందీప్,సురేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రాజేష్ ఖన్నా, లక్ష్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్,సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సబాదు నరసమ్మ, రమేష్ రెడ్డి, బాబు, సుధాకర్ రెడ్డి, సురేష్, రేషన్ డీలర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.